



# అక్షరకలం

epaper. aksharakalam. com

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 18 సంచిక : 8 | 22-02-2026 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## 1,100 ఫైల్స్ దగ్ధం ..

- డేటా రికవరీ చేయడం కష్టం
- కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం
- నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం

వార్త 2లో


# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

- డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

3లో



భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు.



## ఢిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఢిల్లీలోని ఎర్రకోట, చాందీనీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి.

వార్త 2లో

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

- సుంకాలు వెంటనే అమల్లోకి..
- సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన
- సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ
- వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక



ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది.

వార్త 2లో

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

2 లో..





## ప్రధాని మోదీ రాజీపడ్డారు

2

అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది.




## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

వార్త 2లో

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

- ప్రజలకు ఎవరేంటో తెలుసు
- తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర
- ఇక ప్రజల్లో ఉంటే తేల్చుకుంటా
- తనకేదైనా జరిగితే సిఎం రేవంత్‌దే బాధ్యత
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక

కామారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు.






## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

వార్త 2లో

# 1,100 ఫైల్స్ దగ్ధం ..

## డేటా రికవరీ చేయడం కష్టం

## కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం

## నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటనపై ప్రత్యేక బృందం

**ములుగు, అక్షరకలం ప్రతినిధి**

నాంపల్లి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్ దగ్ధం అయినట్లు నాగ్‌పూర్ నుంచి వచ్చిన స్పెషల్ టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్‌లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్‌లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్? సైన్స్‌ల్యాబ్‌లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్?ఎస్ఎల్? కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్ డివైజ్‌ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్?లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

# దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

## ఆలయాలే లక్ష్యంగా దాడికి స్కెచ్

## నిఘా వర్గాల హెచ్చరికలు జారీ

## ఇతర నగరాల్లోనూ పేలుళ్లకు కుట్ర

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(రామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందీనీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందీనీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత ఏడాది నవంబర్ 10న ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 12 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఆ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో మరోసారి ఎర్రకోట పరిసర ప్రాంతాలపై ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు రావడం దేశ రాజధానిలో కలకలం రేపుతోంది.

# ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

## అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్

## కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ-ఘజియాబాద్-మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

## అంతర్జాతీయ పరిణామాలతో పైపైకి..

**న్యూఢిల్లీ, , అక్షరకలం ప్రతినిధి**

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ.1,57,380 వద్ద స్థిరపడింది. ఇక ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,44,260గా ఉంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారంపై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయాలు, డాలర్ విలువలో మార్పులు, ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. ఈ కారణంగానే పసిడికి డిమాండ్ పెరిగి ధరలు పెరుగుతున్నాయని మార్కెట్ వర్గాలు వివరిస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల సాధారణ వినియోగదారులపై, ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం కొనుగోలు చేసే వారిపై ప్రభావం చూపనుంది.

# మీరే నాకు జీతం ఇస్తున్నారు సార్..

## సుందర్ పిచాయ్‌తో యూట్యూబర్ సరదా ముచ్చట

**న్యూఢిల్లీ,**

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఓ యూట్యూబర్ కు సర్ ప్రైజ్ ఎదురైంది. ఏకంగా గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ పక్కన కూచునే అవకాశం దక్కింది. తన సీటుకు రెండు సీట్ల అవతల ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన వ్యక్తి కూర్చోవడంతో ఆ యూట్యూబర్ సంతోషం మామూలుగా లేదు. తిన్నగా ఆయన వద్దకు వెళ్లి 'నమస్తే సార్.. మీరే నాకు నెలనెలా డబ్బులు ఇస్తున్నారు' అంటూ పలకరించాడు. దీనికి ఆశ్చర్యపోయిన సుందర్ పిచాయ్.. అదెలాగని ప్రశ్నించగా తానో యూట్యూబర్ నని, నెలనెలా యూట్యూబ్ నుంచి ఆదాయం పొందుతున్నానని చెప్పడంతో ఆయన కూడా నవ్వేశారు. అనంత్ లధా అనే యూట్యూబర్ కు ఎదురైందీ అనుభవం. ఈ విషయాన్ని ఆయన తన ఎక్స వేదికగా పంచుకోవడంతో ఆ పోస్టు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చార్టర్డ్ అకౌంటెంట్ నుంచి యూట్యూబర్ గా మారిన అనంత్ లధా.. 'ఇన్వెస్ట్ ఆజ్ ఫర్ కల్' అనే ప్లాట్‌ఫారమ్ నడుపుతున్నారు. ఏఐ సదస్సులో సుందర్ పిచాయ్‌తో కలిసి దిగిన సెల్ఫీని షేర్ చేస్తూ తన 'ఫ్యాన్ బాయ్' మూమెంట్ గురించి ఎక్స్ లో పోస్ట్ చేశారు. సదస్సులో సుందర్ పిచాయ్ పక్కనే కూర్చునే అవకాశం రావడంతో అనంత్ ఆయనతో మాటలు కలిపానని చెప్పారు. ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు సుందర్ పిచాయ్ సింప్లిసిటీని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. '

# అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు

## సుంకాలు వెంటనే అమల్లోకి..

## సుప్రీం తీర్పు తర్వాత ట్రంప్ ప్రకటన

## సుప్రీం తీర్పుపై ట్రంప్ తీవ్ర నిరాశ

## వాణిజ్య దిగ్బంధం విధిస్తానని హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు




డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు. గురువారం 11 విమానాలు కూల్చివేశారని చెప్పిన ఆయన, ఇప్పుడు సంఖ్యను 10కి తగ్గించారు. ఆ యుద్ధం అణు యుద్ధానికి దారితీసేలా సాగుతోందని అన్నారు. దానిని టారిఫ్‌ల ద్వారానే ఆపినట్లు చెప్పారు. ఇరు దేశాలకు యుద్ధం చేయాలనుకుంటే చేయండని, కానీ అమెరికాతో వ్యాపారం చేయలేరు తేల్చి చెప్పాను. ప్రతి దేశంపై 200 శాతం టారిఫ్ విధిస్తాను హెచ్చరించాను. దీంతో ఇరుదేశాలు ఫోన్ చేసి విరమణ ఒప్పందానికి వచ్చినట్లు చెప్పారని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు తన పన్నుల విధింపు అధికారాన్ని కట్టడి చేస్తూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. శ్వేతసౌధంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన న్యాయవ్యవస్థపై ధ్వజమెత్తారు. ఈ తీర్పు దేశానికి తీరని అవమానమని, కొందరు న్యాయమూర్తులకు దేశం కోసం సరైన నిర్ణయం తీసుకునే ధైర్యం లేదని విమర్శించారు. అంతటితో ఆగకుండా, ఈ తీర్పు వెనుక 'విదేశీ ప్రయోజనాలు' ఉన్నాయని, న్యాయమూర్తులు బయటి వ్యక్తుల ప్రభావానికి లోనయ్యారని సంచలన ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు తనను ఆపలేదని ట్రంప్ స్పష్టం చేశారు. పాత చట్టం కింద వేసిన పన్నులను కోర్టు కొట్టివేస్తే, తక్షణమే 'సెక్షన్ 122' కింద 10 శాతం గ్లోబల్ టారిఫ్ విధిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. "నేను ఎంత పన్ను వేయాలనుకుంటే అంత వేస్తాను. పాత చట్టాల కంటే ఇప్పుడు మా దగ్గర ఉన్నవి చాలా శక్తిమంతమైనవి. అవసరమైతే ఏ దేశంపైనైనా వాణిజ్య దిగ్బంధం విధిస్తాను, ఇతర దేశాల వాణిజ్యాన్ని దెబ్బతీసే అధికారం నాకుంది" అంటూ ఆయన తన దూకుడును ప్రదర్శించారు. సుంకాల విధింపు వల్ల అమెరికాలో పరిశ్రమలు కళకళలాడుతున్నాయని ట్రంప్ చెప్పుకొచ్చారు. జార్జియాలోని ఒక స్టీల్ ప్లాంట్ యజమాని తనను కలిసి "సార్, మిమ్మల్ని ముద్దు పెట్టుకోవాలని ఉంది" అని అన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. విదేశీ వస్తువుల దిగుమతి ఆగిపోవడంతో అమెరికాలో నిరుద్యోగం తగ్గిందని, స్టాక్ మార్కెట్ 50 వేల మార్కును దాటిందని ఆయన గర్వంగా ప్రకటించారు. సుప్రీంకోర్టు తీర్పుతో గతంలో వసూలు చేసిన సుమారు 175 బిలియన్ డాలర్ల పన్ను ఆదాయం ఇప్పుడు అనిశ్చితిలో పడింది. ఆ డబ్బును వెనక్కి ఇవ్వాల్సి ఉంటుందా? అన్న ప్రశ్నకు.. "కోర్టు ఆ విషయం గురించి చర్చించలేదు, దీనిపై మరో ఐదేళ్ల పాటు కోర్టులో పోరాటం సాగుతుంది" అని ట్రంప్ దాటవేశారు.

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

## దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**




:కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర



నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక



పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ రాజీపడ్డారు

## 18 రోజు వేచి ఉంటే ఏకపక్ష ఒప్పందం

## ట్రేడ్ డీల్ ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

అమెరికా విధించిన సుంకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన తర్వాత భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. అమెరికాతో ఏకపక్ష, భారత వ్యతిరేక వాణిజ్య ఒప్పందం చేసేందుకు కేంద్రం తొందరపడిందని ఆరోపించింది. తొందరపాటు అనేది దెయ్యం పని అని కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేడా విమర్శలు గుప్పించారు. ఫిబ్రవరి 2న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, వాషింగ్టన్‌కు అర్ధరాత్రి ఫోన్ కాల్ ఎందుకు చేశారని నిలదీశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'అమెరికా సుప్రీంకోర్టు ట్రంప్ గ్లోబల్ టారిఫ్‌లను రద్దు చేసింది. భారత్ మరో 18 రోజులు వేచి చూసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. ఫిబ్రవరి 2న వాషింగ్టన్‌కు అర్ధరాత్రి కాల్ ఎందుకు? సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఎందుకు ఆగలేదు? జనరల్ మనోజ్ ముకుంద్ నరవాణే ప్రకటనలే కారణమా? జెఫ్రీ ఎఫ్?స్టీన్ ఫైళ్ల ప్రభావమా? గౌతమ్ అదానీకి సంబంధించిన అమెరికా క్రిమినల్ కేసా? లేక ఇవన్నీ కారణాలా? ఈ రోజు కాంగ్రెస్ వాదన సత్యమైంది. ప్రధాని నరేంద్ర మోదీ రాజీ పడ్డారు' అని పవన్ ఖేడా ఆరోపించారు. అమెరికాతో కుదిరిన ఏకపక్ష వాణిజ్య ఒప్పందాన్ని మోదీ ప్రభుత్వం పునఃసమీక్షించాలని కాంగ్రెస్ నేత రణదీప్? సుర్జేవాల్ అన్నారు. అమెరికా కొత్తగా ప్రతిపాదించిన సుంకాల స్థిరత్వం, భారత్‌పై వాటి వర్తింపును ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. '1977లో అమల్లోకి వచ్చిన ఐఈఈపీఏ కింద అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారం లేదని అమెరికా సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో 1974 వాణిజ్య చట్టంలోని సెక్షన్ 122, 1962 ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్ సెక్షన్ 232, 1974 ట్రేడ్ యాక్ట్ సెక్షన్ 301 కింద ట్రంప్ ప్రకటించిన కొత్త టారిఫ్‌లు భారత్‌కు వర్తించవని కనిపిస్తున్నాయి. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, ఈ సుంకాలు భారత్‌పై చట్టబద్ధంగా అమలవుతాయా? అమెరికా--భారత్ వాణిజ్య ఒప్పందం నిలబడుతుందా? రైతులు, చిన్న, మధ్యతరహా వ్యాపారులు, ఇంధన, డేటా నిపుణులు, ఆర్థికవేత్తలు వ్యతిరేకిస్తున్న ఈ ఒప్పందం నుంచి బయటకు రావడానికి మోదీ ప్రభుత్వం ధైర్యం చేస్తుందా?' అని సుర్జేవాలా ప్రశ్నించారు. సెక్షన్ 122 (ట్రేడ్ యాక్ట్, 1974) ప్రకారం 150 రోజులపాటు మాత్రమే 10శాతం టారిఫ్ విధించవచ్చని సుర్జేవాలా తెలిపారు. తరువాత అమెరికా కాంగ్రెస్ ఆమోదం అవసరమని, ఇది తాత్కాలిక చర్య మాత్రమే అని అన్నారు. ఇక సెక్షన్ 232 (ట్రేడ్ ఎక్స్‌పాన్షన్ యాక్ట్, 1962) -- జాతీయ భద్రతా కారణాలతో మాత్రమే టారిఫ్ విధించాలని పేర్కొన్నారు. 270 రోజుల్లో అమెరికా వాణిజ్య శాఖ సమగ్ర దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని చెప్పారు. భారత ఎగుమతులు జాతీయ భద్రతకు ముప్పు కాదని వివరించారు. అలాగే సెక్షన్ 301 (ట్రేడ్ యాక్ట్, 1974) -- సంబంధిత దేశం అన్యాయ వాణిజ్య పద్ధతులు అనుసరించిందని దర్యాప్తు ద్వారా నిరూపించాలని చెప్పారు. భారత్‌పై అలాంటి దర్యాప్తు జరగలేదని ఆయన వివరించారు. ఇప్పుడు జాతీయ ప్రయోజనాలను రక్షించడానికి ప్రభుత్వం సిద్ధమా? అని సుర్జేవాలా ప్రశ్నించారు.ట్రంప్ సుంకాలను రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ప్రశంసించారు. ట్రంప్ మొత్తం టారిఫ్ వ్యూహాన్ని కొట్టివేసిన అమెరికా సుప్రీంకోర్టుకు అభినందనలు తెలిపారు. కోర్టు భావజాల పరమైన నిర్మాణాన్ని దృష్టిలో ఉంచుకుంటే 6-3 తీర్పు అద్భుతమైన, స్పష్టమైన నిర్ణయని పేర్కొన్నారు. అంతేకాకుండా. అమెరికా చెక్స్ అండ్ బాలెన్సెస్ వ్యవస్థ ఇంకా పనిచేస్తుందని చురకలేశారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

**డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు**

**కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి**

**ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం**

**భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి**

**డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి**

**వికారాబాద్, అక్షరకలం ప్రతినిధి**

భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడన్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకులను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్ళి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులకు 2026-28 కొత్తగా అక్రిడిటేషన్ జారీ కొరకు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ( ఏర్పాటుకు చర్యలు - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**అక్షరకలం మెదక్**

జిల్లాలోని మీడియా ప్రతినిధులకు 2026-28 సంవత్సరాలకు కొత్త అక్రిడిటేషన్ ల జారీ కొరకు నూతన జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ లో సభ్యత్వం పొందేందుకు జి.ఓ. 252 ప్రకారం జిల్లాలోని మీడియా అసోసియేషన్లు, సంఘాలు తమ ప్రతినిధి పేరును లెటర్ ప్యాడ్ పై రాసి ఫిబ్రవరి 23 వ తేదీ ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

1. బిగ్ తెలుగు డైలీ నుండి ఒక ప్రతినిధి.
2. ఉర్దూ డైలీ నుండి ఒక ప్రతినిధి
3. మీడియం డైలీ నుండి ఒక ప్రతినిధి
4. స్మాల్ డైలీ నుండి ఒక ప్రతినిధి
5. ఎలక్ట్రానిక్ మీడియా నుండి ఒక ప్రతినిధి
6. వీడియో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి
7. ఫోటో జర్నలిస్ట్ నుండి ఒక ప్రతినిధి.


పై సూచించిన ప్రతినిధులు ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 252 లోని రూల్ 3, సబ్ రూల్ 1(సి) ప్రకారం ఫుల్ టైం జర్నలిస్ట్ అయి ఉండాలి. అదే విధంగా బిగ్ డైలీ ప్రతినిధి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధికి 10 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి, మిగిలిన ప్రతినిధులకు కనీసం 5 సంవత్సరాల మీడియా రంగంలో అనుభవం కలిగి ఉండాలి. నిబంధనల ప్రకారం జిల్లాలోని అసోసియేషన్ లు, సంఘాలు తమ ప్రతినిధుల పేర్లను ఫిబ్రవరి, 23 ఉదయం 11 గంటల లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి, మెదక్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.గడువు తర్వాత వచ్చిన ఎలాంటి ప్రతిపాదనలు ఎట్టిపరిస్థితుల్లోనూ స్వీకరించబడవని తెలియజేశారు.

## సిసిఐ పత్తి కొనుగోళ్ల గడువు నెల ఆఖరి వరకు పొడిగింపు

**ఎంపీ గడ్డం వంశీకృష్ణ జోక్యంతో రైతులకు ఊరట**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21:**

కొన్ని రోజులుగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో జరుగుతున్న పత్తి కొనుగోళ్లు ఫిబ్రవరి 20తో ముగుస్తాయని సమాచారం రావడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జోక్యంతో కొనుగోలు గడువును ఫిబ్రవరి నెల చివరి వరకు పొడిగించడంతో రైతులకు ఊరట లభించింది. ఫిబ్రవరి 20తో పత్తి కొనుగోళ్ల గడువు ముగియనుండగా ముఖ్యంగా చెన్నూరు, కోటపల్లి ప్రాంతాల్లో పత్తి అమ్మకానికి సిద్ధంగా ఉన్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి నెలకొనగా, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ వెంటనే స్పందించి, సిసిఐ సిఎండి తో నేరుగా మాట్లాడి, రైతుల ప్రస్తుత పరిస్థితిని వివరించి, కొనుగోళ్ల గడువును పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సిసిఐ అధికారులు మరో వారం రోజులు, ఫిబ్రవరి నెల చివరి వరకు పత్తి కొనుగోళ్లకు గడువు పొడిగిస్తామని తెలిపారు. ఈ విషయంపై అధికారిక ధృవీకరణ సైతం అందింది. దీంతో రైతులకు అదనంగా ఒక వారం సమయం లభించింది. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు.



# సంగారెడ్డి జిల్లా జైల్లో బిఆర్ఎస్ కార్యకర్తలను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

సంగారెడ్డి జైలులో అక్రమ కేసులతో అరెస్టు చేసిన మెదక్ బీఆర్ఎస్ కార్యకర్తలను మాజీ మంత్రి టీ. హరీష్ రావు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన వెంట సంగారెడ్డి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యేలు పద్మ దేవేందర్ రెడ్డి శశిధర్ రెడ్డి ఉన్నారు. ..జైలులో కార్యకర్తల ఆరోగ్య పరిస్థితి, కేసుల వివరాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు గారు మీడియాతో మాట్లాడారు. ...

**మాజీ మంత్రి టీ. హరీష్ రావు కామెంట్స్**

సంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అక్రమంగా కేసులు పెట్టిన 13 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను కంది సెంట్రల్ జైలులో పరామర్శించామని మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు.అక్రమ కేసులు పెట్టి ఎన్నికల్లో అక్రమంగా గెలవాలనే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిందని ఆయన ఆరోపించారు. మెదక్‌లో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పార్టీ ఒక వార్డు ఎక్కువగా గెలిచిందని గుర్తుచేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా మెదక్‌లో ఒక వార్డుకు నాలుగు కార్ల కన్వాయ్‌తో ఎమ్మెల్యే ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ముస్లిం మహిళలపై దాడి జరిగితే స్పందించిన వారిపై కేసులు పెట్టడం సరైనదా అని అన్నారు.పోలీసులు దగ్గర ఉండగానే అర్ధరాత్రి డబ్బుల పంపిణీ



జరిగిందని ఆరోపిస్తూ, కేసులు పెట్టాల్సింది కాంగ్రెస్ నేతలపై, సంబంధిత ఎమ్మెల్యేపై కాదా అని ప్రశ్నించారు.ఎస్సీ నాయకులపై ఎస్సీ/ఎస్టీ కేసులు నమోదు చేయడం దురుద్దేశపూరిత చర్య అని అన్నారు. పోలీసులు ఇష్టారాజ్యంగా అరెస్టులు చేస్తే రేపు సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి కన్వాయ్‌తో వచ్చిన ఎమ్మెల్యేపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కారు కార్యకర్తపై నుంచి వెళ్లిందని ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించలేదని, దరఖాస్తులు కూడా స్వీకరించడం లేదని అన్నారు.జిల్లా ఎస్పీతో మాట్లాడిన ఆధారాలు ఉన్నా కేసులు నమోదు చేయడం లేదని, దీనిపై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు."కాకి బుక్ ఉందని కథలు చెబుతున్నారు. డ్యూటీలో ఉన్న పోలీసులను దూషించినా కేసులు పెట్టరా? ఆ కాకి బుక్ కాంగ్రెస్ పార్టీకి చుట్టంలా మారిందా?" అని విమర్శించారు.అఖిల్ అనే కార్యకర్త పోలింగ్ బూత్‌లోకి వెళ్లి బీఆర్ఎస్ ఏజెంట్‌ను చంపేస్తానని బెదిరించినా కేసులు లేవని ఆరోపించారు.రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్యాలు రాహుల్ గాంధీకి కనిపించడం లేదా? రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కూని చేస్తే కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.ప్రతిపక్షంగా ఉండి మున్సిపల్ ఎన్నికల్లో అద్భుత మెజారిటీ సాధించామని, బీఆర్ఎస్‌కు అధికారం ఉన్న కొన్ని మున్సిపాలిటీలలో చైర్మన్ ఎన్నికలు నిర్వహించడం లేదని ఆరోపించారు. అక్రమంగా కొన్ని చోట్ల చైర్మన్లు చేసుకున్నారని విమర్శించారు.వెంటనే రైతు బంధు విడుదల చేయాలని, లేకపోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.పోలీసులు ప్రభుత్వ ప్రైవేట్ సైన్యంలా వ్యవహరిస్తున్నారని, గుండా పాలన నడుస్తోందా అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలపై కేసులు పెట్టే ధైర్యం లేక బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టి వికృత ఆనందం పొందుతున్నారని విమర్శించారు."రేపు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సి వస్తుంది. ఎవ్వరిని వదిలేది లేదు. ప్రతి విషయం డైరీలో నమోదు చేస్తున్నాం. పోలీసుల వ్యవహారంపై అసెంబ్లీలో చర్చిస్తాం" అని స్పష్టం చేశారు.చట్టాన్ని అతిక్రమించిన వారిని శిక్షించాలే తప్ప, రాజకీయ వేధింపులు చేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా

**అయ్యప్ప కొండపై ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్**

**మహబూబ్ నగర్. ఫిబ్రవరి 21. అక్షర కలం :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించబడ్డాయి.



వేడుకలకు మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మహారాజ్‌కు ఘన నివాళులు అర్పించారు.ఉదయం నుంచే అయ్యప్ప కొండ ప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. సంప్రదాయ వాద్యగోషాలతో, భజనలతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జీవితం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. గిరిజనులు, బంజారా సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో ఐక్యత, సేవా భావం, ధర్మ పరిరక్షణ వంటి విలువలను ఆయన బోధించారని తెలిపారు. యువత మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.వేడుకల సందర్భంగా భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.మొత్తంగా సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు మహబూబ్ నగర్‌లో భక్తి, ఐక్యత, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచాయి.



## నెలఖరు వరకు తెలంగాణలో పత్తి కొనుగోళ్లు

**ప్రభుత్వం విజ్ఞప్తితో సిసిఐ నిర్ణయం**

**హైదరాబాద్,**

తెలంగాణలో ఈ నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లు చేయనున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తితో సీసీఐ నిర్ణయం తీసుకుంది. జాయింట్ సెక్రెటరీ, కేంద్ర జౌళిశాఖకి రాష్ట్ర వ్యవసాయశాఖ కార్యదర్శి లేఖ రాశారు. పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మంత్రి తుమ్మల కోరారు. కేంద్ర ప్రభుత్వం, సీసీఐ నిర్ణయంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. అయితే పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో కూడా పత్తి రైతులకు ఊరట లభించింది. సీసీఐ సంస్థ పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో సమస్యను ఎంపీ వంశీ దృష్టికి తీసుకెళ్లారు రైతులు. వెంటనే స్పందించిన ఎంపీ వంశీ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా( సీసీఐ)తో మాట్లాడి ప్రొక్యూర్మెంట్ గడువును పొడిగించాలని కోరారు. రైతులకు సంబంధించిన పత్తి పంట ఇంకా పూర్తి దశలోకి చేరుకోలేదని.. ఇంకా పత్తి తీసే దశ ఉందని సీసీఐ దృష్టికి తీసుకెళ్లారు. పత్తి కొనుగోళ్ల పక్రియను మరికొన్ని రోజులు కొనసాగించాలని ఆయన కోరారు. ఎంపీ వంశీ లేఖకు స్పందించిన సీసీఐ సంస్థ మరో 7 రోజులు పత్తి కొనుగోళ్లు చేసుకోడానికి వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అవకాశాన్ని నియోజకవర్గ రైతులు సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీ వంశీ కోరారు. ఎంపీ వంశీ కృష్ణ చేసిన కృషికి హర్షం వ్యక్తం చేశారు స్థానిక రైతులు.

## విద్యార్థులకు పోలీస్ శాఖ ఇంటర్న్‌షిప్

**హైదరాబాద్,**

: హైదరాబాద్ సిటీ పోలీసులు వినూత్న నిర్ణయం తీసుకున్నారు. డేటా అనాలసిస్, రీసెర్చ్ ప్రాజెక్టులు, ఆధునిక పోలీసింగ్‌లో విద్యార్థులను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో.. 25 ఏళ్లలోపు డిగ్రీ, పీజీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించనున్నారు. ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన వారికి అధికారిక ధ్రువపత్రాలు ఇవ్వనున్నారు. ఎస్ఎమ్ఐటీ సెల్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు చెప్పారు. ఆసక్తిగల విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవాలని సూచించారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడి

**కాంగ్రెస్ కార్యకర్తల దాడితో ఉద్రిక్తత**

**పరస్పరం దాడి చేసుకున్న బిజెపి, కాంగ్రెస్ కార్యకర్తలు**

**పోలీసులు రంగోలకి దిగడంతో అదుపులోకి పరిస్థితి**

కామారెడ్డి,

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు గీరెడ్డి మహేందర్‌రెడ్డి ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వచ్చారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మహేందర్‌రెడ్డి కారును భాజపా కార్యకర్తలు ధ్వంసం చేశారు. అడ్డుకునే ప్రయత్నం చేసిన పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైటెన్షన్ నెలకొంది. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి మధ్య మాటల యుద్ధం ఉద్రిక్తతలకు దారితీసింది. కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి కాంగ్రెస్ నేత గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ప్రభుత్వ, అరోరా కాలేజీ భూములను వెంకట రమణారెడ్డి కబ్జా చేశారని షబ్బీర్ ఇటీవల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించిన వెంకట రమణారెడ్డి.. ప్రభుత్వ కాలేజీ భూములు, శిశుమందిర్ పాఠశాల, అరోరా కాలేజీ విషయంలో కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలపై తాను చర్చకు సిద్ధమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజలకు నిజాలు తెలియాల్సిన అవసరం ఉందని.. సాక్ష్యాధారాలతో చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాలు విసిరారు. ఈ నేపథ్యంలో శిశుమందిర్ వేదికపై బహిరంగ చర్చకు రెండు పార్టీలు సిద్ధమయ్యాయి. ఇరు పార్టీల నేతల సవాళ్లతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి క్యాంప్ ఆఫీసు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. క్యాంప్ ఆఫీసు నుంచి బయటకు రాకుండా ఎమ్మెల్యేను హౌస్ అరెస్టు చేశారు. మరోవైపు సవాలును స్వీకరించిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. మాజీ సర్పంచ్ గిరిరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. ఈ విషయం తెలిసిన బీజేపీ కార్యకర్తలు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలను అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పరిస్థితి ముదరడంతో మహేందర్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. కారును బోల్తా పడేశారు. దీంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరు పార్టీల నేతలను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో కాంగ్రెస్ నేత మహేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**బైక్‌ను ఢీకొన్న కారు.. ఇద్దరు మృతి**

కరీంగనర్, :కరీంనగర్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి రాజీవ్ రహదారిపై బైక్ ను కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తోన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హుస్నాబాద్ నుంచి తోటపల్లికి వెళు ‌ండగా కొత్తపల్లి దగ్గర ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనతో కాసేపు హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. స్తానికుల సమాచారంతో ఘటనా స్తలానికి వచ్చిన పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**
**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)**
**నాగర్‌కర్నూల్ జిల్లా**

No.G2/773/2025 Date: 03.02.2026.
Gaz. No.41/2026

**భూ సేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారనియమావళి 2014 రూల్ 25 ప్రకారము**

**ఫారం. VII**

(Declaration) రూఢీ ప్రకటన

నాగర్‌కర్నూల్ జిల్లా **తాడూర్** మండలములోని **నాగ్‌దేవ్‌పల్లి** గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.**1.27** గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా **డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MJR-2/Minor-ML-5)** నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తు న్నారు. కాబట్టి ఎ॥లు **1.27** గు॥ **భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -28 (MJR-2/Minor-ML-5)** నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము: నాగ్‌దేవ్‌పల్లి మండలం: తాడూర్ జిల్లా: నాగర్ కర్నూల్

| క్ర స | సర్వే నెం/ ఎస్.డి నెం. | పట్టా/ ఇనాం మొ॥ | భూవర్గీ కరణ మెట్ట/ ఆరుతడి /తరి | భూ సేకరణకు ప్రతి పాదించిన విస్తీర్ణము ఎ.గుం | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | సరిహద్దులు ద | సరిహద్దులు తూ | సరిహద్దులు ప | చెట్లు [illegible] | చెట్లు [illegible] | నిర్మాణము [illegible] | నిర్మాణము [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 118 | పట్టా | మెట్ట | 0.21 | కాజుల నిరూపమ భర్త కుమార్ (0.09) జక్క శ్రీనివాస్ రెడ్డి తండ్రి జైపాల్ (0.06) జక్క భూపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.06) పుణ్యవతి భర్త పాండురంగా రెడ్డి జక్క రాజేందర్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి దేశమోని నర్సింలు తండ్రి రామస్వామి జక్క రఘుపతిరెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి జక్క భూపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి జక్క జైపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి | 119 | VB | 117 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 119 | పట్టా | మెట్ట | 0.30 | జక్క శాంతమ్మ భర్త జైపాల్ రెడ్డి (0.09) జక్క రాజేందర్ రెడ్డి తండ్రి భూసాల్ (0.06) | 11 | 118 | 121 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 11 | పట్టా | మెట్ట | 0.16 | జక్క రాజేందర్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి (0.03) జక్క రాజేందర్ రెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి (0.03) జక్క జైపాల్ రెడ్డి తండ్రి రంగారెడ్డి (0.04) జక్క భీంరెడ్డి తండ్రి రంగారెడ్డి (0.06) జక్క రఘుపతిరెడ్డి తండ్రి భూపాల్ రెడ్డి | 113 | 119 | 12 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | **1.27** | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో. వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ3 లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

Sd/- **స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే),** యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్

Sd/- **అదనపు కలెక్టరు** నాగర్‌కర్నూల్

Sd/- **జిల్లా కలెక్టర్,** నాగర్‌కర్నూల్

DIPR RO No. 1027/LA-PP/Advt/2025-26

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్‌ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్‌ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణఅలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని



అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్‌ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

# జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి.- జె. సీతారామయ్య, డి. ప్రసాద్.

**అక్షర కలం / ఇల్లందు.**

గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టియు)జిల్లా ప్రధానకార్యదర్శి జే. సీతారామయ్య, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి డి. ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం ఇఫ్టు కార్యాలయంలో జరిగిన యూనియన్ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. 3నెలల నుండి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం



తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, యూనియన్ మండల కార్యదర్శి తొగర సామెల్, నాయకులు రామండ్ల మోహన్ రావు,చింతల భాగ్యమ్మ,అజ్మీర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**ఇల్లందు / అక్షర కలం న్యూస్.**



ఇటీవల మరణించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లందు షాలిమార్ హెయిర్ డ్రెస్సెస్ యజమాని గుడివాడ నాగేశ్వరరావు ఇటీవల మరణించిన విషయం విధితమే. ఈ సందర్భంగా శనివారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కీర్తిశేషులు గుడివాడ నాగేశ్వరరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియచేసి,అండగా ఉంటానని ఎమ్మెల్యే కోరం కనకయ్య భరోసాను కల్పించారు. వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు స్థానిక వార్డు కౌన్సలర్ ఉల్లింగ విజయలక్ష్మి సతీష్ తదితరులు వున్నారు.

## విద్యార్థి దశ నుండే సేవ చేసే గుణం అలవర్చుకోవాలి.

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య.

**అక్షర కలం / ఇల్లందు.**

విద్యార్థి దశ నుండే విద్యార్థినీ విద్యార్థులు సేవ చేసే గుణం అరచుకోవాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్వర్యంలో శనివారం మండలంలోని బొజ్జయిగూడెం గ్రామపంచాయతీలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ కు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిధిగా హజరై విద్యార్థులకు సేవా భావం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూవిద్య అనేది మనిషికి చాలా ముఖ్యమైనదని,విద్య ను నలుగురు పంచే విధంగా మనం ఎదగాలని తెలిపారు. ఇల్లందు మండలంలోనిబొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ నిర్వహించడం గొప్ప విషయమని గ్రామంలో ఉన్న పేద ప్రజలకు తమ పరిసరాలలో పరిశుభ్రత,తదితర అంశాల పట్ల అవగాహన కల్పించడం మంచి సందర్భమన్నారు. ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గురించి కొన్ని విషయాలను నా దృష్టికి తీసుకువచ్చారని హస్టల్ లో మౌళిక వసతులు,కళాశాల అభివృద్ధి వంటివి త్వరలో పూర్తి చేస్తామ ని పేర్కొన్నారు.కొద్ది రోజులలో ఇల్లందుకు నర్సింగ్ కళాశాలను కుడా తీసుకువస్తామని తెలిపారు.అన్ని కులాలను కలుపుతూ,అందరం సమానమే అనే దృష్టితో ఇంటిగ్రెటెడ్




స్కూల్ను కుడా ఇల్లందు పట్టణ ఎ ల ప్రాంతంలో నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అధిక ప్రాధన్యతను ఇస్తూ ముందుకు వెళు న్నామన్నారు.మొన్న జరిగిన ఇల్లందు పురపాలక ఎన్నికలలో కుడా ఇల్లందు పట్టణంలో గల 24వార్డులకు గాను 16మంది మహిళ సోదరీమణులకు కెటాయించామన్నారు. మహిళలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెన్నప్పయ్య రాబోయే సంవత్సర అడ్మిషన్ కు సంబంధించిన బ్రోచర్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య చే ఆవిష్కరింప చేశారు. ముఖ్య అతిధిగా హజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంచే ప్రముఖ కవి అందెశ్రీ రచించిన" నిప్పుల వాగు" పుస్తకాన్ని బహుకరించారు. కార్యక్రమం అనంతరం విధ్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సంపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, బొజ్జయిగూడెం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అరెం కిరణ్,కళాశాల ప్రిన్సిపల్ చెన్నప్పయ్య,వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రాజు,రాకేష్,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## కలెక్టర్ తో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి భేటీ

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని శనివారం కలిశారు. వీ.వెంకటాయపాలెం వద్ద గల ఐడిఓసికి వెళ్లగా అదనపు కలెక్టర్ పీ.



శ్రీనివాసరెడ్డి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో అనుదీప్ దురిశెట్టితో భేటీ అయ్యారు. ఎంపీ నిధుల పనుల పురోగతిపై ఆరా తీశారు. ఇంకా.. కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలుసుకున్నారు. ఈజీఎస్ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని సూచించారు.

## మామిడి రైతులకు సింగెట్ కంపని వారిచే అవగాహన సదస్సు



**మందమర్రి/ చెన్నూరు ఫిబ్రవరి 21 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం మామిడి గట్టు, ఆవిడం, గంగారం గ్రామాల మామిడి రైతులు మామిడితోటలలో ప్రధానంగా ఎదురోంటున్న సమస్యలు వాటి పరిష్కారం కోసం సింగెంట్ కంపెనీ వారు రైతులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ మేనేజర్ మృదుల, టెరిటరీ మేనేజర్ వినోద్, ఎస్ ఓ రాజేష్ లు మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల కు కంపెనీ మందుల ద్వారా పరిష్కారం ఉంటుందన్నారు. రైతులు మామిడి పూత మాడడానికి పిందా నల్లబడిరాలడానికి, తామర పురుగు కొరికితినే పురుగు తేనె మంచు పురుగు నివారణకు సింగెంట్ కంపెనీలో సిమోడిస్ అనే మందును 0.5.మీ లీ కలుపుకొని పిచికారి చేయడం వల్ల తెగులు తగ్గుతాయి బూడిదగా తెగకు మీరావిస్ డుయో వాడితే తెగలు నివారించవచ్చునని రైతులకు వివరించారు. తమ కంపెనీ రైతుల కోసం సలహాలు సూచనలు అందిస్తామన్నారు. ఈ సదస్సులో కంపెనీ ప్రతినిధులు మామిడి గట్టు ఆవిడం గంగారం గ్రామాలకు చెందిన మామిడి రైతులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 23 నుండి ప్రజావాణి కార్యక్రమం యధాతధం

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21:**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఫిబ్రవరి 23వ తేదీ నుండి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించాలని, తమ సమస్యలపై దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

## కళ్యాణం కమనీయం...

- అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి ఉత్సవాలు...

- బోనాలు శివసత్తుల పోతురాజుల

ఆటపాటలతో మారుమోగిన రాంపూర్...

**కొల్చారం, ఫిబ్రవరి 21(అక్షర కలం):-**


కళ్యాణం కమనీయం పెద్దమ్మతల్లి 4వ వార్షికోత్సవం సందర్భంగా కొల్చారం మండలం రాంపూర్ శనివారం గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద కల్యాణోత్సవంతో పాటు హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముదిరాజు సంఘం సభ్యులతో పాటు గ్రామస్తులు కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం తో పాటు భక్తులు నమ్మినవారికి కోరికలనుచ్చి పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపు జరిపారు. అంతకుముందు సర్పంచ్ సంగమేశ్వర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగమేశ్వర్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల రాంపూర్ గ్రామం పాడి పంటతో పాటు ప్రజలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. గత మూడు రోజుల నుంచి గ్రామంలో పండగ వాతావరణం జరగడం సంతృప్తినిస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు దేవుని దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు వందలదిమంది భక్తులతో బోనాల



ఊరేగింపు కమనీయంగా మారింది .. డప్పులతో ఆటపాటలతో డీజే సౌండ్ బాక్సులు ముందు యువకులు పెద్ద ఎత్తున డ్యాన్సులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగిటి పోచయ్య. ఉప సర్పంచ్ శ్రీశైలం ఆకుల రాజు కోడిచనం ప్రశాంత్ ముదిరాజ్ రవి ముదిరాజ్ కృష్ణ గంగరాజు బాలరాజు, ఆంజనేయులు , మంగమ్మ , మంద సోమశేఖర్, నర్సింలు తోపాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

అక్షరకలం
తెలుగు దినపత్రిక

ఆట



# ఇటలీపై వెస్టిండీస్ విజయం

టీ20 వరల్డ్?కప్?లో వెస్టిండీస్ మరో విజయం ఖాతాలో వేసుకుంది. గ్రూప్ స్టేజ్?లో భాగంగా ఇటలీతో జరిగిన మ్యాచ్?లో విండీస్ 42 పరుగుల తేడాతో నెగ్గింది. దీంతో వెస్టిండీస్ అజేయంగా గ్రూప్ స్టేజ్?ను ముగించింది. బౌలింగ్?లో ఫర్వాలేదనిపించిన ఇటలీ, బ్యాటింగ్?లో తేలిపోవడంతో మూడో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. 166 పరుగుల ఛేదనలో ఇటలీ 18 ఓవర్లలో 123 పరుగులకు ఆలౌట్ అయ్యింది. విండీస్ బౌలర్లలో షమర్ జోసెఫ్ 4, మ్యాథ్యూ ఫోర్డ్ 3, గుడకేష్ మోటి 2, అకీల్ హొసెన్ 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. షాయ్ హోప్ (75 పరుగులు, 46 బంతుల్లో; 6ఇ4, 4ఇ6) హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. చివర్లో రూథర్?ఫోర్డ్ (24 పరుగులు, 15 బంతుల్లో), మ్యాథ్యూ ఫోర్డ్ (16 పరుగులు, 8 బంతుల్లో) ఫర్వాలేదనిపించారు. ఇటలీ బౌలర్లలో కలుగమానే, బెన్ మనెంటి చెరో 2, అలీ హసన్, థామస్ డ్రాకా చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, సూపర్ హాఫ్ సెంచరీతో అదరగొట్టిన షాయ్ హోప్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. ఈ మ్యాచ్?లో విండీస్ క్రికెటర్ షమర్ జోసెఫ్ అరుదైన ఘనత



సాధించాడు. బౌలింగ్?లో నాలుగు వికెట్లు దక్కించుకోవడమే కాకుండా నాలుగు క్యాచ్?లు పట్టాడు. బౌలింగ్?లో మనెంటి, గ్రాంట్, థామస్, అలీ హసన్? వికెట్ల కూల్చాడు. ఇక ఫీల్డింగ్?లో ఆంథనీ మోస్క, సయ్యద్ నఖ్వీ, జేజే స్మట్స్, గియన్ ఇచ్చిన క్యాచ్?లు పట్టాడు. టీ20 వరల్డ్?కప్? హిస్టరీలో సింగిల్ మ్యాచ్?లో నాలుగు వికెట్లు పడగొట్టి, నాలుగు క్యాచ్?లు పట్టిన తొలి క్రికెటర్?గా రికార్డు నెలకొల్పాడు. ఇలా పొట్టి కప్పు చరిత్రలో మునుపెన్నడూ జరగలేదు. తాజా విజయంతో గ్రూప్ సీలో వెస్టిండీస్ టాప్?లో నిలిచింది. గ్రూప్ దశలో నాలుగింట నాలుగు విజయాలతో అగ్రస్థానంలో ఉంది. ఇక ఇప్పటికే సూపర్ 8కు అర్హత సాధించిన వెస్టిండీస్ తదుపరి మ్యాచ్? ఫిబ్రవరి 23న జింబాబ్వేతో ఆడనుంది.

# రెండో టీ20లో ఆసీస్ విజయం

ఆస్ట్రేలియా పర్యటనలో రెండో టీ20లో భారత్ మహిళల జట్టుకు ఓటమి ఎదురైంది. మూడు టీ20ల సిరీస్?లో భాగంగా కాన్?బెర్రా వేదికగా గురువారం జరిగిన రెండో మ్యాచ్?లో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయం సాధించింది. 164 పరుగుల ఛేదనలో టీమ్ఇండియా ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లు కోల్పోయి 144 పరుగులే చేసింది. కెప్టెన్ హర్మన్?ప్రీత్ కౌర్ (36 పరుగులు) టాప్ స్కోరర్. ఆసీస్ బౌలర్లలో అష్లీ గార్డ్?నర్ 3, కిమ్ గార్త్, అనబెల్ సుదర్లాండ్, సోఫీ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. ఛేదనను భారత్ ఘనంగానే ఆరంభించింది. ఓపెనర్లు షఫాలీ వర్మ (29 పరుగులు, 23 బంతుల్లో), స్మృతి మంధాన (31 పరుగులు, 24 బంతుల్లో) మంచి ఆరంభమే ఇచ్చారు. తొలి వికెట్?కు ఈ ఇద్దరూ 50 పరుగులు జోడించారు. అయితే 6.4 వద్ద షఫాలీని సోఫీ ఔట్ చేసి ఆసీస్?కు బ్రేక్ ఇచ్చింది. ఆ తర్వాత కాసేపటికే జెమిమా రోడ్రిగ్స్ (4 పరుగులు) స్వల్ప స్కోర్?కే పెవిలియన్ చేరింది. 10వ ఓవర్లో స్మృతి కూడా ఔట్ కావడంతో భారత్ సమం ఇన్నింగ్స్ ముగిసేలోపు 71 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో కెప్టెన్ హర్మన్ బాధ్యతగా ఆడింది. రిచా ఘోష్ (19 పరుగులు) ?తో కలిసి భాగస్వామ్యం నిర్మించే ప్రయత్నం చేసింది. ఈ ఇద్దరు మరో వికెట్ పడకుంగా జాగ్రత్తగా ఆడుతూ జట్టును విజయం దిశగా నడిపించారు. దీంతో 16 ఓవర్లు ముగిసే సరికి టీమ్ఇండియా 123–3 తో నిలిచింది. హర్మన్, రిచా ఉండడంతో భారత్ విజయంపై ధీమాగా ఉంది. అప్పటికి భారత్ విజయానికి 4 ఓవర్లలో 44 పరుగులు కావాలి. 17వ ఓవర్లో మూడో బంతికి హర్మన్ ఫోర్ బాదడంతో పార్ట్?నర్?షిప్ 50 పరుగులు కంప్లీట్ అయ్యింది. ఆ తర్వాతే ఆసీస్ గేరు మార్చింది. వరుస వికెట్లు తీసి భారత్?ను తీవ్రంగా దెబ్బకొట్టింది. అదే ఓవర్ ఐదో బంతికి హర్మన్?ను కిమ్ గార్త్ ఔట్ చేసింది. ఆ తర్వాత చివరి మూడు ఓవర్లలో 37 పరుగులు కావాలి. అయితే 18వ ఓవర్లో 3 పరుగులే రావడమే కాకుండా భారత్ రిచా, దీప్తి వికెట్లు కోల్పోయింది. దీంతో భారత్ ఓటమి దాదాపు ఖరారైపోయింది. ఆ తర్వాత 19వ ఓవర్లో రెండు, 20వ ఓవర్లో 1 వికెట్ పడింది. చివరి రెండు బంతులకు సిక్స్, ఫోర్ బాదిన క్రాంతి గౌడ్ ఓటమి అంతరాన్ని తగ్గించింది.తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. ఓపెనర్ జార్జియా వోల్ (88 పరుగులు) సూపర్ హాఫ్ సెంచరీతో మెరిసింది. బెత్ మూనీ (46 పరుగులు) రాణించింది.

# చరిత్ర సృష్టించిన హర్మన్ ప్రీత్ కౌర్..!


టీమిండియా ఉమెన్స్ టీమ్ కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ అరుదైన ఘనత సాధించింది. మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్‌గా చరిత్ర సృష్టించింది. గురువారం కాన్‌బెర్రా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్ ద్వారా.. హర్మన్ ప్రీత్ ఈ ఘనత అందుకుంది. ఈ క్రమంలో ఆమె న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేసింది. బేట్స్ ఇప్పటి వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ తరుపున 355 మ్యాచ్‌లు ఆడింది. ఇక హర్మన్ విషయానికి వస్తే.. ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్ భారత మహిళా కెప్టెన్‌కు 356వ అంతర్జాతీయ మ్యాచ్. 2009 మార్చి 7న పాకిస్తాతో జరిగిన మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగ్రేటం చేసింది హర్మన్ ప్రీత్ కౌర్. ఆమె ఇప్పటి వరకు భారత్ తరుపున 6 టెస్టులు, 161 వన్డేలు, 189 టీ20 మ్యాచ్‌లు ఆడింది. టెస్టుల్లో 200 పరుగులు, వన్డేల్లో 4409 పరుగులు, టీ20ల్లో 3784 పరుగులు చేసింది. అంతేకాకుండా టెస్టుల్లో 12 వికెట్లు, వన్డేల్లో 31 వికెట్లు, టీ20ల్లో 32 వికెట్లు తీసింది.

మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు వీళ్లే..

1. హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) -- 356 మ్యాచ్‌లు
2. సుజీ బేట్స్ (న్యూజిలాండ్) -- 355 మ్యాచ్‌లు
3. ఎల్లీస్ పెర్రీ (ఆస్ట్రేలియా) -- 349 మ్యాచ్‌లు
4. మిథాలీ రాజ్ (భారత్) -- 333 మ్యాచ్‌లు
5. సోఫీ డివైన్ (న్యూజిలాండ్) -- 305 మ్యాచ్‌లు
6. హీథర్ నైట్ (ఇంగ్లాండ్) -- 303 మ్యాచ్‌లు



అక్షరకలం
తెలుగు దినపత్రిక








# హీరోగా ఎంట్రీ ఇస్తున్న రామ్‌చరణ్ మేనేజర్ కొడుకు

టాలీవుడ్ నుంచి హీరోల వారసులే కాకుండా, వారి వెన్నంటి ఉండే సన్నిహితుల కుటుంబాల నుంచి కూడా కొత్త టాలెంట్ వస్తుంటుంది. తాజాగా రామ్ చరణ్ డేట్స్, ఇతర సినిమా వ్యవహారాలను దశాబ్ద కాలంగా చూసుకుంటున్న ఆయన మేనేజర్ ప్రవీణ్ కుమారుడు దృషిక్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. దృషిక్ చిన్నప్పటి నుంచే నటనపై ఆసక్తితో లండన్‌లోని ఒక ప్రముఖ యాక్టింగ్ స్కూల్‌లో శిక్షణ పొందినట్లు తెలుస్తుంది. శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ఇప్పుడు ఒక క్రేజీ ప్రాజెక్ట్ ద్వారా వెండితెరకు పరిచయం కాబోతున్నారు. బ్లాక్‌బస్టర్ హిట్ సిరీస్ అయిన 'మ్యాడ్' ఫ్రాంచైజీలో రాబోతున్న 'మ్యాడ్ 3' చిత్రంలో దృషిక్ ఒక హీరోగా ఎంపికైనట్లు తెలుస్తోంది. సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నిర్మిస్తున్న ఈ యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌లో దృషిక్‌కి అవకాశం రావడం విశేషం. రామ్ చరణ్‌కు అత్యంత సన్నిహితుడైన ప్రవీణ్ కుమారుడు కావడంతో, ఈ కుర్రాడికి మెగా ఫ్యామిలీ మద్దతు కూడా ఉండవచ్చని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. నటనతో పాటు డ్యాన్స్, ఫిట్‌నెస్‌లో కూడా దృషిక్ ఇప్పటికే మంచి పట్టు సాధించినట్లు సమాచారం.

# మిరాకిల్ షూట్‌లో ఎంటర్ కానున్న హెబ్బా పటేల్

టాలీవుడ్ హాట్ బ్యూటీ హెబ్బా పటేల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ 'మిరాకిల్'. 'సత్య గ్యాంగ్', 'రౌటర్ శివ' వంటి చిత్రాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రభాస్ నిమ్మల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమా, మూడో షెడ్యూల్‌ను ఈనెల 24 నుంచి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ప్రారంభించనుంది. ఈ షెడ్యూల్‌లో హెబ్బా పటేల్ షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. సైదా ఫ్యామిలీ ఎంట్టంల్గ÷న్మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి, శ్రీకాంత్ మొగదాసు, చందర్ గౌడ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రణధీర్ భీసు హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో సీనియర్ హీరోలు శ్రీరామ్, సురేష్ కీలక పాత్రలు పోషించడం విశేషం. ఈ చిత్రం ద్వారా నాయుడు పెంద్ర విలన్‌గా పరిచయమవుతున్నారు. గ్లామర్, యాక్షన్ కలగలిసిన ఈ చిత్రంలో సీనియర్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ ఫోరెన్సిక్ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల స్వయంగా కథ, మాటలు, స్క్రీన్ ప్లే అందించడమే కాకుండా సంగీతాన్ని కూడా సమకూర్చడం ఈ సినిమా ప్రత్యేకత. రవి బస్రూర్ వంటి దిగ్గజాల స్ఫూర్తితో రూపొందుతున్న యాక్షన్ బ్లాక్స్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆమని, ఝాన్సీ, విజయ్ సూర్య వంటి భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ 'మిరాకిల్' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.

# అత్యాచార పాత్రలో నటించడం ఈజీ కాదు



తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అమ్మ భాషకు మరణం లేదు

**మన రక్తంలోనే తెలుగు వెలుగు**

**ఎన్జీ కళాశాల వేదికగా మాతృభాషా మమకారం**

**పరభాషా వ్యామోహంలో అస్తిత్వాన్ని మరవద్దు**

**డా. పగడాల నాగేందర్**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





ప్రజల రక్తంలో నాటుకుపోయిన తెలుగు భాషను ఎవరూ చంపివేయలేరని ప్రముఖ కవి, విమర్శకులు డా. పగడాల నాగేందర్ అన్నారు. శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాల, తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేందర్ మాట్లాడుతూ మనిషికి కలలు ఎవరి మాతృభాషలో వారికి వస్తాయని అలాగే సృజన నైపుణ్యం కూడా అంతే సహజంగా అలవడుతుందని అన్నారు. విద్యార్థులు సృజన ప్రక్రియల్లో కృషి చేయాలని సూచించారు. వేమన, కాళోజి, శ్రీశ్రీ లాంటి కవులు తమ మాతృభాషలో కవిత్వం రాయడం వల్లనే ప్రజల హృదయాలను గెల్చుకోగలిగారని తెలిపారు. అమ్మ భాషను గౌరవిస్తే అమ్మను గౌరవించినట్లేనని అన్నారు. మన తెలంగాణ భాషకు జరిగిన అవమానాన్ని భరించలేకనే ఎన్నో ఏండ్లు పోరాడి స్వరాష్ట్రంలో ఆత్మగౌరవంతో బతుకుతున్నామని అన్నారు. భాష వల్లనే ప్రత్యేక రాష్ట్రన్ని సాధించుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మన భాషను విలన్లకు వాడేవారని, స్వరాష్ట్రంలో ఇప్పుడు హీరోలే తెలంగాణ భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రపంచంలో అన్ని భాషలు గొప్పవేనని అన్నారు. చైనా, జర్మనీ, ఫ్రాన్స్ లాంటి దేశాల్లో మాతృభాషలో చదవడం వల్లనే వాళ్ళు నూతన ఆవిష్కరణలు చేయగలుగుతున్నారని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ కథా రచయిత, విమర్శకులు శీలం భద్రయ్య మాట్లాడుతూ ఇప్పుడు మనిషికి మనిషికి పోటీ కాదని, మనిషికి యంత్రానికి పోటీ పెరిగిందని అన్నారు. కృత్రిమ మేధకు రకరకాల అనుభూతులు నేర్పి పూర్తిగా యంత్రం మీద ఆధారపడుతున్నారని అన్నారు. తమ మాతృభాషను బతికించుకోవడానికి తూర్పు బెంగాల్లో కొంతమంది యువకులు ప్రాణాలర్పించారని వారి ప్రాణ త్యాగం వల్లనే యూనెస్కో 1999 లో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. భాషను రక్షించుకుంటే ఒక జాతిని రక్షించుకున్నట్లేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్, తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, ఆంగ్ల విభాగం అధ్యక్షులు డా. వై. వి. ఆర్. ప్రసన్నకుమార్, తెలుగు అధ్యాపకులు డా. టి. సైదులు, ఎస్. ప్రభాకర్, డా. వాస భూపాల్, గోవర్ధనగిరి, అంజయ్య, లింగస్వామి, శ్రవణ్ కుమార్, వనజ, హిందీ అధ్యాపకులు నాజియా, ఉర్దూ అధ్యాపకులు నస్రీన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు




**అక్షరకలం దేవరకొండ**

మండల కేంద్రంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 287వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి ఆదేశాల మేరకు గుర్రపుతండ సర్పంచ్ రామావత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతూ.. అహింస, మద్యపాన నిషేధం వంటి ఉన్నత ఆశయాలతో సేవాలాల్ మహరాజ్ బంజారా జాతికే కాకుండా సమాజం మొత్తానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సర్పంచ్ సేవ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డలందరికీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ నాయకులు పసుపులేటి శివ, రాజేష్ యాదవ్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## దాసరి నెమలిపూర్‌లో ఘనంగా వెంకటేశ్వర స్వామి జాతర

**స్వామివారిని దర్శించుకున్న బీఆర్ఎస్ నాయకుడు వడ్త్య రమేష్**



**అక్షరకలం దేవరకొండ**

మండల పరిధిలోని దాసరి నెమలిపూర్ గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రఫియా బాషీర్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, భగవత్, శ్రీను, మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్, బాలాజీ నాయక్, ఫుల్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**అక్షరకలం దేవరకొండ**

మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయంప్రతిపత్తి), దేవరకొండలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మాతృభాషల ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, భాషా పరిరక్షణే సమాజ పురోగతికి మూలమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువలు మాతృభాషతోనే పెనవేసుకొని ఉంటాయని, మాతృభాషను మర్చిపోవడం అంటే మన మూలాలను మర్చిపోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ మాతృభాషపై పట్టు సాధించడంతో పాటు, దాని ప్రాముఖ్యతను భావి తరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి జి. కోటయ్య, అధ్యాపకులు అద్దంకి శ్రీను, పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకులు కె. నాగరాజు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. భాషా గొప్పతనాన్ని చాటిచెప్పేలా విద్యార్థులు చేసిన ప్రసంగాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# నల్లగొండలో 'రెడ్ బుక్' డే

**అమెరికా సామ్రాజ్యవాదానికి**

**వ్యతిరేకంగా పోరాడాలి**

**ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం పుస్తక పఠనం లో పాల్గొన్న సిపిఎం నేతలు**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**





రెడ్ బుక్ డే అనేది ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే ఒక ముఖ్యమైన దినోత్సవమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం సుందరయ్య భవన్ రుద్రాక్ష ఎర్రయ్య స్మారక హాల్లో రెడ్ బుక్ డే సందర్భంగా బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం అనే బుక్ ను సిపిఎం నల్గొండ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తలు అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక మార్పు, మానవ హక్కులు మరియు సమానత్వం కోసం రాసిన గొప్ప పుస్తకాలను గౌరవించుకోవడానికి ఈ రోజును కేటాయించారని అన్నారు. 1848 ఫిబ్రవరి 21న కార్ల్ మార్క్స్ మరియు ఫ్రెడరిక్ ఏంగెల్స్ రాసిన "కమ్యూనిస్ట్ మేనిఫెస్టో" మొదటిసారిగా ప్రచురించబడింది. ఈ పుస్తకం ప్రపంచ చరిత్రను, రాజకీయాలను మరియు సామాజిక ఆలోచనా దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. ఆ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఈ రోజును నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అభ్యుదయ రచయితలు, మేధావుల మీద దాడులు పెరుగుతున్న తరుణంలో,అంటే ప్రజాస్వామ్య విలువల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా, శ్రామిక వర్గాల హక్కుల కోసం రాసిన సాహిత్యానికి ప్రాచుర్యం కల్పించడం. స్వేచ్ఛా ఆలోచనలను మరియు పుస్తకాలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ దినోత్సవం పుట్టిందని, 'రెడ్ బుక్' అంటే కేవలం కమ్యూనిస్ట్ పుస్తకాలు అని మాత్రమే కాదు. సామాజిక న్యాయం, సమానత్వం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాటం, మరియు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే ఏ అభ్యుదయ పుస్తకాన్నైనా 'రెడ్ బుక్'గా పరిగణించాలని అన్నారు. ఈరోజు పఠన సంస్కృతి పెంచే దృష్టితో సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఎంత అవసరమో ప్రజలకు వివరించాలి. అభ్యుదయ విప్లవ భావాలు అభివృద్ధి చేసే లక్ష్యంతో కుల, మత, వర్గ విభేదాలకు వ్యతిరేకంగా పోరాడిన మేధావుల రచనలను నేటి తరానికి పరిచయం చేయాలి. ప్రపంచవ్యాప్తంగా అమెరికా తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ తమ ఆయుధాలను అమ్ముకోవడానికి దేశాల మధ్యన యుద్ధాలు సృష్టిస్తుందని ఆరోపించారు యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో ప్రపంచవ్యాప్తంగా మానవాళిని ఏకం చేయాల్సిన కర్తవ్యం మనపై ఉందని అన్నారు అమెరికా సామ్రాజ్యవాద యుద్ధోన్మాద విధానాలకు వ్యతిరేకంగా భారత ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. సుంకాలను పెంచుతూ దేశాలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అమెరికా సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకరావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ యండి. సలీం, దండెంపల్లి సత్తయ్య, కొండ అనురాధ, నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, పట్టణ మండల కమిటీ సభ్యులు అవుట రవీందర్, పోలే సత్యనారాయణ, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, గంజి నాగరాజు, ముత్యాలు యాదగిరి, లింగమ్మ రుద్రాక్షి రామచంద్రు, పాల్గొన్నారు.

# మునుగోడులో 'కంటి' వెలుగులు

**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అభినందనీయ సంకల్పం**

**సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు**

**12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం**

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



మునుగోడు ప్రజల కంటిచూపుకు రక్షక కవచంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ప్రజల కంటిచూపుకు కవచంగా మారారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలు వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. పేద ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో ఇప్పటివరకు 11 విడతలుగా నిర్వహించిన ఈ శిబిరాల్లో మొత్తం 8424 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 1747 మందికి విజయవంతంగా కంటి ఆపరేషన్లు పూర్తి చేయడమే కాకుండా, మరో 3427 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండల కేంద్రాలు, రెండు మున్సిపాలిటీల్లో ఈ శిబిరాలు నిరంతరాయంగా కొనసాగుతుండగా, నేడు మునుగోడులోని క్యాంపు కార్యాలయం వేదికగా 12వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో చండూరు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతో పాటు చండూరు మున్సిపాలిటీలోని పది వార్డుల ప్రజలకు వైద్య సేవలు అందనున్నాయి. రాబోయే మూడేళ్లలో నియోజకవర్గంలో ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో 10 వేల మందికి శస్త్రచికిత్సలు చేయించాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంకల్పించారు. ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో జరుగుతున్న ఈ సేవా కార్యక్రమాన్ని చండూరు మండల, మున్సిపాలిటీ ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని స్థానిక నాయకులు ఇప్పటికే గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# భూసేకరణ పనులు వేగవంతం చేయాలి...

ఆర్డీవోలు,తాసిల్దార్లు,ఆర్అండ్ బి, ఇరిగేషన్, టీజీ ఐఐసి, రైల్వేశాఖ, పంచాయతీరాజ్ ఇంజనీర్స్ లతో వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించిన

జిల్లా కలెక్టర్

తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట



సూర్యాపేట జిల్లాలో నిర్మించతలపెట్టిన వివిధ ప్రాజెక్టులకు కావలసిన భూ సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, టీజీ ఐఐసి, రైల్వే శాఖ, పంచాయతీరాజ్ అధికారులతో భూ సేకరణ పనుల పై వేబేక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ ప్రాజెక్టులు మరియు వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన భూ సేకరణ మరియు పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులు త్వరితగతిన నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్, సూపర్డెంట్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడిగా కోటేశ్వరరావు



అక్షరకలం దేవరకొండ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గ యువజన అధ్యక్షుడిగా రాంనగర్‌కు చెందిన రెడ్డి కోటేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ పదవిలో ఆయన రెండేళ్ల పాటు కొనసాగుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి సంఘాన్ని బలోపేతం చేస్తూ, బీసీల ఐక్యత కోసం మరియు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. తన ఎన్నికకు సహకరించిన డాక్టర్ చోల్లేటి భాస్కరాచారి, వరికుప్పల శ్రీను ఆర్మీ, పెరికేటి శ్రీనివాస్ చారి ధన్యవాదాలు తెలిపారు.

## నేరేడుగొమ్ము మండల బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు



అక్షరకలం దేవరకొండ

ఢిల్లీలో జరిగిన 'ఇండియా ఏ ఐ ఎక్స్‌పో సమ్మిట్'లో కాంగ్రెస్ నాయకులు ప్రవర్తించిన తీరుకు నిరసనగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు జరిగే అవకాశం ఉందన్న నెపంతో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. ఇందులో భాగంగా నేరేడుగొమ్ము మండల బీజేపీ అధ్యక్షులు నాగిళ్ళ ఆంజనేయులు, నాయకులు కుంభం ముత్యాలు, ఐతరాజు కొండలు, నాగిల్ల నవీన్ తదితరులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. తప్పు చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టి, శాంతియుతంగా ఉండాలనుకునే బీజేపీ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ అక్రమ అరెస్టులు చేస్తున్నారని వారు విమర్శించారు.

## నల్గొండలో పిస్తా హౌస్

ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

అక్షరకలం నల్గొండ

సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి కానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పిస్తా హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు కోట్లాది



రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు. నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సూపర్ స్మార్ట్ సిటీ తో పాటు గ్రీన్ సిటీగా చేస్తామని అన్నారు. హైదరాబాద్ కు దీటుగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. చెత్త రహిత సిటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీసుకునే విధంగా రెండు సంవత్సరాల కాలంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పిస్తా హౌస్ బ్రాంచ్ ను నల్గొండలో కూడా ఏర్పాటు చేయడం పట్లఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఇటికల మంగమ్మ శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లు, పిస్తా హౌస్ నిర్వాహకులు కొణతం నాగిరెడ్డి, వినయ్ రెడ్డి, మిథున్ రెడ్డి, నవ కిషోర్ రెడ్డి, కొణతం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షర కలం సూర్యాపేట

10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులు సమగ్ర



అవగాహన ఒరియంటేషన్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొనిన అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కలెక్టరేట్ సమీక్ష సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత,



రవాణా, సీలింగ్ --అన్‌సీలింగ్ విధానం, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాల న్నారు. జిల్లాలో మొత్తం 12403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శుచిమందిరాలు, ఫర్నిచర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రి భువనగిరి అక్షర కలం

విద్యార్థి దశలో పదవ తరగతి అనేది మొదటి మెట్టు లాంటిదని, గమ్యం చేరడానికి విద్యార్థులు కష్టపడి చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోని బీచ్ మహళ్ళా జిల్లా పరిషత్ హై స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు అందరూ ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకి వస్తున్నారా లేదా ఎవరైనా గైర్హాజరు అవుతున్నారా అని ఆరా తీశారు. తదనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులను ఫిజిక్స్, గణితం సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేశారు. రోజు ఉదయాన్నే 5 గంటలకు లేచి రెగ్యులర్ గా ఫార్ములాస్ ఒకటి రెండు సార్లు బట్టి పట్టినట్లయితే పాస్ మార్కులతో ఉత్తీర్ణత అవుతారని ఆయన అన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున కష్టపడి చదవాలన్నారు. సెలవుల్లో వాగుల్లో , చెరువుల్లో ఈత కు వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోకుండా , పరీక్షల మధ్యలో రెండు రోజులు కూడా పాఠశాలకు వచ్చి ప్రిపేర్



అవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకి కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. రైస్ క్వాలిటీ సరిగా లేకపోవడంతో వెంటనే సంబంధిత సివిల్ సప్లయ్ అధికారులకు పోన్ చేసి బియ్యం వెంటనే మంచి బియ్యం సరఫరా చేయాలని , మెనూ ప్రకారం విద్యార్థులకు రుచి కరమైన ఆహారం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడి భాస్కర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు టీజీ సెట్ 2026 ప్రవేశ పరీక్ష

యాదాద్రి జోనల్ ఆఫీసర్ విద్యా రాణి

అక్షరకలం నల్గొండ

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (౧+టాఔ=జు×రూ) ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న టీజీ సెట్ --2026 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా యాదాద్రి జోనల్ పరిధిలోని పరీక్షా కేంద్రాల్లో హాజరయ్యే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జోనల్ ఆఫీసర్ ఎస్. విద్యా రాణి పలు సూచనలు చేశారు. నేడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముందే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. యాదాద్రి జోనల్ పరిధిలో మొత్తం 64 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతోంది. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్ష రాయాలని విద్యా రాణి ఆకాంక్షించారు. తమ ప్రతిభను పూర్తిగా ప్రదర్శించి, గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశం పొందడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## హై స్కూల్ విద్యార్థులకు 171 సైకిళ్ల పంపిణీ

సైకిళ్లను బహుకరించిన: మారం గోపాలరెడ్డి

అక్షరకలం, చండూరు

చండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న 'మన బడి - మన చేయూత' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల



పూర్వ విద్యార్థి, ప్రస్తుతం కెనరా రెబెకో మ్యూచువల్ ఫండ్ తెలంగాణ జోనల్ సేల్స్ హెడ్‌గా పనిచేస్తున్న మారం గోపాలరెడ్డి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.?తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులపై మమకారంతో ఆయన 171 సైకిళ్లను విరాళంగా అందజేశారు. వీటి విలువ సుమారు 13 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా. గుండ్రపల్లి గ్రామానికి చెందిన గోపాలరెడ్డి తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, సైకిళ్లను పంపిణీ చేశారు. తమ పిల్లల చదువుకు అండగా నిలిచిన దాతకు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# గ్రామాభివృద్ధికిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం





## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

గ్రామ పంచాయతీ పాలనలో సర్పంచుల పాత్ర కీలకమైందని, ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం పోచంపల్లి మండలం జలల్ పూర్ లోని స్వామి రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం -2018 లోని అంశాలు, విధివిధానాలను అందరు సర్పంచ్ లు క్షుణ్ణం గా అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే సర్పంచులు తమ పాలనపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొని గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. సర్పంచ్ లు బాగా పని చేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీ రాజ్ చట్టం లో సర్పంచ్ లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణ లో భాగంగా క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. గ్రామాల్లో శానిటేషన్ నిర్వహణ, త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడడం లాంటి ప్రధాన అంశాల్లో సర్పంచ్ లు చురుకుగా పని చేయాలిసిన అవసరం ఉందన్నారు. అనంతరం ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న సర్పంచులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉరుమడ్లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**అక్షర కలం: చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఉన్న ప్రగతి ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ అధికారుల, రాజకీయ ప్రముఖుల పాత్రను పోషించి అలరించారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులుగా ఉంటే ఎలా ఉంటుందో తమ స్వీయ అనుభవాన్ని తెలియజేస్తూ ప్రతిరోజు పాటలు బోధించు ఉపాధ్యాయులు ఎంత కష్టపడుతున్నారు అర్థమైందని తోటి విద్యార్థులకు తెలియజేశారు. పాము కూడా భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుత్తా మహేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పంతంగి నరసింహ, ఉపాధ్యాయులుపట్ల జనార్ధన్, శేఖర్, రఫిక్, హంస శ్రీ, నిర్మల, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నో హెల్మెట్ నో పెట్రోల్

### సర్క్యులర్ జారీ చేసిన సివిల్ సప్లై శాఖ

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**



యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచనల మేరకు, జిల్లా లోని ద్వి చక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని లేనిచో పెట్రోల్ బంక్ లో పెట్రోల్ లభించదని తెలుపుతూ అన్ని పెట్రోల్ బంకుల యజమానులకు సర్క్యులర్ జారీ చేసినట్టు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రజలలో శాంతి భద్రతలు మరియు రహదారి రక్షణను బలోపేతం చేయుటకు, జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల యజమానులు / నిర్వాహకులు హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ను ధరించే విధంగా అవగాహన కల్పించాలని ఆమె ఆదేశాలు జారీ చేసారు. రహదారి భద్రత నిబంధనలు పాటించుట ప్రతి పౌరుని బాధ్యత అని , హెల్మెట్ వినియోగం ప్రాణరక్షణకు మరియు కుటుంబ సభ్యుల సంక్షేమం అత్యంత అవసరమైనదని ఆమె అన్నారు. ఈ విషయమై పెట్రోల్ బంకుల ప్రాంగణంలో స్పష్టమైన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. పెట్రోల్ బంకులలో పని చేసే సిబ్బందికి ఈ ఆదేశాలపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ ఆదేశాలను జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకులలో అమలు చేసే విధంగా చూడాలని , ఆయన ఆదేశాల ఉల్లంఘన జరిగితే చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతాయని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రోజా రాణి సర్క్యులర్ లో స్పష్టం చేశారు.

## రైతన్నకు వీడని యూరియా కష్టాలు

### సహకార సంఘం గేటుకు తాళం

### వేసి నిరసన తెలిపిన రైతులు

**అక్షర కలం : చిట్యాల**

నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) కార్యాలయం ఎదుట రైతులు యూరియా కోసం శుక్రవారం ఆందోళనకు దిగారు. తరచూ యూరియా కొరత ఎదురవుతోందని ఆరోపిస్తూ సంఘం గేటుకు తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. చిట్యాల మండలం పరిధిలోని పిట్టంపల్లి, పేరపల్లి, సుంకనపల్లి తదితర గ్రామాల రైతులు ఈ కేంద్రం ద్వారా యూరియా సరఫరా పొందుతున్నారు. శుక్రవారం రాత్రి కేంద్రానికి 560 బస్తాల యూరియా చేరిందని సమాచారం అందడంతో ఉదయం నుంచే రైతులు సంఘం వద్దకు చేరుకున్నారు. అయితే అక్కడికి వెళ్లేసరికి 'నో స్టాక్'గా చూపించడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పేరపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు మాట్లాడుతూ, గత నెలలో కూడా ఇదే పరిస్థితి. ఇప్పటివరకు నా పొలానికి యూరియా వేయలేకపోయాను. పంట నష్టపోతోంది అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మరో రైతు మాట్లాడుతూ 560 బస్తాలు వస్తున్నాయని సమాచారం రావడంతో ఆన్లైన్‌లో బుక్ చేసుకోవడానికి ప్రయత్నించాం. కానీ ఉదయం 9.30 లోపే 'నో స్టాక్' చూపించింది అని తెలిపారు. అంతేకాకుండా యూరియా బుకింగ్ కోసం అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆరోపించారు. చాలామంది రైతులకు ఆండ్రాయిడ్ ఫోన్లు లేకపోవడం, యాప్ వినియోగంపై అవగాహన లేకపోవడం వల్ల ఎరువులు పొందడంలో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేసి, ప్రత్యక్షంగా టోకెన్ విధానం ద్వారా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి వచ్చిన 560 బస్తాలను ఎవరికి, ఎంత మొత్తంలో పంపిణీ చేశారో పూర్తి వివరాలు వెల్లడించాలని రైతులు పట్టుబట్టారు. పారదర్శకత లేకపోవడంతో నిరక్షరాస్య రైతులు నష్టపోతున్నారని, ప్రతి రైతుకు సమానంగా న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పంటల సాగు కీలక దశలో ఉన్న వేళ యూరియా కొరత సమస్య రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి సరఫరా వ్యవస్థను సక్రమంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొన్నారు.



## సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థులు భాగస్వాములు అవ్వాలి

**అక్షర కలం : చిట్యాల**




సామాజిక బాధ్యతల పట్ల విద్యార్థులు భాగస్వాములు అవ్వాలి అని చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్ అన్నారు. శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని ఆక్స్ఫర్డ్ పాఠశాలలో నిర్వహించిన ఆహార పంటల పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఆటలు, పాటలు, కళలు, సాంఘిక, సామాజిక బాధ్యతల పట్ల వారు భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులను ప్రత్యేక కళల పై వారికున్న అభిరుచి గ్రహించి వారు అందులో ఉన్నతంగా రాణించేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేశపాక లతా రాజేష్, పాఠశాల వ్యవహారత పెద్ది నరేందర్, ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షామిమ్,ధనలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారిని ప్రారంభించిన నూతన మున్సిపాలిటీ పాలకవర్గం...

**అక్షరకలం, చండూరు**



చండూరు మున్సిపాలిటీలో దోమల బెడదను అరికట్టేందుకు, అన్ని వార్డులలో దోమల మందు పిచికారి చేయుటకు నిర్ణయించి నూతన మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. అన్ని వార్డులలో ప్రజలు మురుగు కాలువలను సక్రమంగా వినియోగించుకోవాలని, ఖాళీ స్థలాలలో పిచ్చి మొక్కలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవాలని, చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత దోమల నివారణకు దోహదపడుతుందని అన్నారు. ప్రజలు గృహాలలో ఉన్న నీటి నిల్వలను అంటే పూల కుండీలు, నీటి పాత్రలు, చెట్ల ఆకులు, కిటికీల సన్ షేడ్ లు, కూలర్లలో నిల్వ ఉన్న నీళు తీసి వేయడంతో నిత్యం శుభ్రంగా ఉంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి సుష్మ వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, సాయిరాం,అరవింద రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## శ్రీనిధి రుణాల రికవరీపై ముమ్మర కసరత్తు

### మార్చి 31లోగా 100 శాతం ఆస్తి పన్ను వసూలు కావాలి

### మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ఆదేశం

### మహిళా సంఘాల ద్వారా 'కామన్ కిచెన్' సెంటర్లు, డ్రై ఫ్రూట్స్ విక్రయాలకు ప్రోత్సాహం

**మిర్యాలగూడ, అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శ్రీనిధి రుణాలు ఆస్తి పన్ను వసూళ్లపై మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం జరిగింది. పట్టణ ప్రగతిలో భాగంగా మహిళా సంఘాల అభివృద్ధి మున్సిపల్ ఆదాయ వనరులపై అధికారులకు ఆమె దిశానిర్దేశం చేశారు. శ్రీనిధి రుణాలు రికవరీ బాధ్యత:పట్టణంలో సుమారు 55 మంది బ్యూటీ పార్లర్ నిర్వాహకులు 70 లక్షల రూపాయల శ్రీనిధి రుణాలను పొందినట్లు చైర్మన్ తెలిపారు. ఈ రుణాల బకాయిలను సకాలంలో వసూలు చేసేందుకు వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు బకాయిల క్లియరెన్స్ విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు ఉపాధి మార్గాలుమహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం కావడానికి వినూత్న వ్యాపారాలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. కామన్ కిచెన్ సెంటర్లు పెళ్లిళ్లు, శుభకార్యాలు జరిగే ప్రాంతాలు మరియు పార్కుల వద్ద బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్ విక్రయించేలా మహిళా సంఘాలను



సిద్ధం చేయాలి. సుందరయ్య పార్క్ వద్ద డ్రై ఫ్రూట్స్ విక్రయాలు వాకర్స్ ఎక్కువగా వచ్చే సుందరయ్య పార్క్ వంటి ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన డ్రై ఫ్రూట్స్ విక్రయాలను ప్రోత్సహించడం ద్వారా మహిళలకు మెరుగైన ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. పన్ను వసూళ్లపై గడువుప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో, మార్చి 31వ తేదీ నాటికి 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా విధించారు ప్రతి ఇంటికి తక్షణమే నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, డి ఆర్ డి ఏ, ఏపీడి శ్రవణ్ కుమార్, శ్రీనిధి రీజనల్ మేనేజర్ శ్రీలేఖ, మెప్మా టిఎంసి బక్కయ్య, సీఓలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనిధి మేనేజర్ సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్లు మల్లేశ్వరి, ఉమా, వార్డ్ ఆఫీసర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బాసరగా స్కూటీల పంపిణీ

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి



**అక్షర కలం వనపర్తి :**

శనివారం వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 మంది దివ్యాంగులకు స్కూటీల పంపిణీ కార్యక్రమం చేపట్టారు పాత మార్కెట్ యార్డ్ లో చేపట్టిన ఈ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ హాజరై వారికి స్కూటీలను అందజేశారు వైకల్యంతో ఎన్నో అవరోధాలను, కష్టాలను ఎదుర్కొంటూ జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తిని ఇస్తున్న దివ్యాంగులకు మనం కూడా చేయూతనిద్దాం.వారిని గౌరవిద్దాం.అభిమానిద్దామని వారు సూచించారు దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యంతో, పట్టుదల, ప్రతిభతో రాణించాలని. దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలవాలన్నారు దివ్యాంగుల్లో అమోఘ శక్తి దాగి ఉంటుందని,ఆ శక్తిని గుర్తించి ప్రోత్సహిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారనీ చెప్పారు.వైకల్యం విజయానికి అడ్డంకి కాదు ప్రతిభ, ఆత్మవిశ్వాసం ముందుకు నడిపిస్తాయి అందరం కలుద్దాం అంగవైకల్యం ఉన్నవారికి అండగా నిలబడదామని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు దివ్యాంగుల శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ

**అక్షర కలం బీబీనగర్**

బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీబీనగర్ మరియు మండలం లోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీనగర్ మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లో సర్పంచ్ లతో పాటు వార్డు సభ్యుల పాత్ర క్రియాశీలకంగా ఉంటుందన్నారు. శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకొని గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యులు భాగస్వామ్యులు కావాలని ఆయన కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మరియు మండలంలోని గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి సీఎం కప్‌కు మహబూబ్‌నగర్ వేదిక

### క్రీడలు విలువలను పెంపొందించే సాధనం -- ఏపీ జితేందర్ రెడ్డి








**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21. అక్షర కలం**

: జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియం క్రీడాస్ఫూర్తితో కళకళలాడింది. 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సీఎం కప్--2025 పోటీలు (బాక్సింగ్, నెట్‌బాల్) శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన యువ క్రీడాకారులతో స్టేడియం సందడిగా మారింది. పోటీల ప్రారంభోత్సవానికి తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపి జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి పోటీలను ప్రారంభించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపి మిథున్ రెడ్డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కావని, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, సహనశక్తి వంటి గుణాలను పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను చాటుకునే గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అపార ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లా పేరును గర్వంగా నిలబెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పోటీల తొలి రోజే బాక్సింగ్, నెట్‌బాల్ విభాగాల్లో ఉత్కంఠభరిత పోటీలు సాగాయి. విజేతలకు అతిథులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్ల రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ధనుంజయ్ గౌడ్, బొంబాయి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, గోపాల్ యాదవ్, చిన్న వీరయ్య, డివైఎస్ఓ శ్రీనివాస్, క్రీడా అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద పాఠశాలల ఎంపిక కోసం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు ద్వారా గుర్తింపు పొంది ఉండాలని, గత 5 సంవత్సరాల్లో 7వ, 10వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, 50 శాతం కంటే అధిక విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. పాఠశాలలకు విశాలమైన గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత కల్గిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సర్టిఫికెట్లతో డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ,




ఎస్ -34 , కలెక్టరేట్ సముదాయం, వి. వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో మార్చి 25 లోగా సమర్పించాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కలెక్టర్/చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఒక వరం

### - బిజ్వార్ జెడ్పీ పాఠశాలలో ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించిన కలెక్టర్.

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,21)**



గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు సురక్షితంగా సకాలంలో చేరుకునే రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత పాఠశాల బస్సు ఒక వరం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ రూ.40 లక్షల వ్యయం గల పాఠశాల బస్సును ఉచితంగా అందజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ తో కలిసి ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దూర ప్రాంత గ్రామాల నుంచి పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. ఈ సేవను బిజ్వార్‌కు చెందిన శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ దాతృత్వంతో ఏర్పాటు చేశారని, ఆయన ఏర్పాటు చేసిన ఈ రవాణా సౌకర్యం ద్వారా మండలంలోని కొత్తపల్లి, పాతపల్లి, మొగ్దుంపూర్ గ్రామాలకు చెందిన మొత్తం 63 మంది విద్యార్థులు ప్రత్యక్ష లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. ఈ బస్సు సేవ వల్ల విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకొని నిరంతర విద్యాభ్యాసం కొనసాగించేందుకు అవకాశం ఉందని చెప్పారు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేందుకు రవాణా సౌకర్యం కీలకమని తెలిపారు. స్థానిక పండుగలు వేడుకల కారణంగా తరచుగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కావడం వారి అభ్యాసానికి అంతరాయం కలిగిస్తుందని పేర్కొంటూ, విద్యకు ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు గ్రామ ప్రజలను కలెక్టర్ కోరారు. తరచూ గైర్హాజరు వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని క్రమబద్ధమైన హాజరుకు కుటుంబాలు సమాజం కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ మాట్లాడుతూ.. తాను చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ఆ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతాభావంతోనే ఈ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశానన్నారు. తాను చేసింది సేవ కాదని,బాధ్యత కర్తవ్యం అని అన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఇంట్లి అన్ని పనులు చేసి పాఠశాలకు ఆలస్యంగా వచ్చేవాడిని, అలాంటిది పక్క ఊర్ల నుంచి విద్యార్థులు నడుచుకుంటూ రావడం సాహసమే అన్నారు. పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయడం ధర్మం అని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులు నడుచుకుంటూ ఆశ్రమం ముందు నుంచి పాఠశాలకు వెళ్తుండటం చూసి తనకు ఎంతో బాధ కలిగిందని, ఆ కష్టాన్ని తొలగించాలనే సంకల్పంతో ఈ ఉచిత బస్సు సేవను ప్రారంభించానని తెలిపారు. 2024 లో పాఠశాలకు బస్సు ఇవ్వాలని నిర్ణయించుకుంటే అన్ని నియమ నిబంధనల ప్రకారం ప్రక్రియ పూర్తి చేయడానికి 2026 జనవరి అయిందన్నారు. బస్సు విషయంలో ఆర్టీవో ఎంతో సహకరించింది అని చెప్పారు.

సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయడం ఎంత ముఖ్యమో, అవి చట్టపరమైన పరిమితులలోనే లోబడి ఉండటం మరింత ముఖ్యమని స్వామీజీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమం చట్టాన్ని గౌరవిస్తూ నిర్వహించాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. దేశంలో ఉన్న స్వామీజీలు దేశానికి ధర్మానికి కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు. బిజ్వార్ జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ ఉచిత బస్సు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ తమ లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తన చిన్ననాటి ఉపాధ్యాయురాలు సంజన ని దర్శించగానే స్వామీజీ భావోద్వేగానికి లోనయ్యారు. గురువుల పట్ల తనకు ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేస్తూ, జీవితంలో ఎదుగుదలకు గురువుల మార్గదర్శకత్వమే అసలు పునాది అని పేర్కొన్నారు. తనకు పాఠశాలలో రెండుసార్లు 50, 50 రూపాయల పరీక్ష ఫీజు చెల్లించిన హిందీ టీచర్ సంజనకు తాను 100 రూపాయలు బాకీ ఉన్నానని, వాళ్ళ ఇంటికి వెళ్ళి 100 రూపాయలు ఇస్తానని నవ్వుతూ చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన జిల్లాల పరంగా రాష్ట్రంలో మన జిల్లా రెండవ జిల్లాగా నిలవడం గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అత్యంత ఆదర్శప్రాయమని అభినందించారు. సమాజంలోని అన్ని వర్గాలు విద్యాభివృద్ధికి తోడ్పడితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఈ సేవను అభినందిస్తూ, ఇది విద్యార్థుల ప్రయాణ కష్టాలను తగ్గించి పాఠశాల హాజరును మెరుగుపరుస్తుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా పరిపాలన తరపున కలెక్టర్ స్వామీజీ దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందిని విద్యాభివృద్ధి దిశగా ప్రేరేపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, తహసిల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, బిజ్వర్ గ్రామ సర్పంచ్ అంజయ్య, కొత్తపల్లి సర్పంచ్ నర్సిములు, పాతపల్లి సర్పంచ్ తెరప్ప, మొగ్దుంపూర్ సర్పంచ్ తిరుమలేష్, పాఠశాల హెచ్ఎం కిషోర్ కుమార్, విద్యాశాఖ అధికారులు రాజేంద్ర కుమార్, విద్యాసాగర్, నాగార్జున రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, నాయకులు శేర్ కృష్ణ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మమ్మ, గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజల అంచనాలకు అనుగుణంగా గ్రామ పరిపాలన అందించాలి

### సర్పంచుల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**;(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,21)**

కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఏర్పాటు చేసిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచులు సద్వినియోగం చేసుకుని ప్రజల అంచనాలకు అనుగుణంగా తమ తమ గ్రామాలలో మంచి పరిపాలన అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశానుసారం గ్రామీణాభివృద్ధి సంస్థ సహకారంతో శనివారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల 3వ , 4వ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గతేడాది డిసెంబర్ 17 వరకు జిల్లాలో మూడు విడతలలో సర్పంచుల ఎన్నికలను పూర్తి చేశామని తెలిపారు. అదే నెల 24 న స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలోని కోస్గి పట్టణంలో కొత్తగా ఎన్నికైన నారాయణ పేటజిల్లా ( కొడంగల్ నియోజకవర్గంలోని) సర్పంచులను సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగానే మన జిల్లా కేంద్రంలోనూ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకున్నాం అని ఆమె చెప్పారు. 5 రోజుల పాటు నిర్వహించినా ఈ శిక్షణా కార్యక్రమంలో సీనియర్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు 2018 పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, అధికారాలు గురించి వివరించారని తెలిపారు. మున్ముందు మరిన్ని శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుందాం అని ఆమె తెలిపారు. వేసవి కాలంలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తాగునీరు తదితర అంశాల గురించి సర్పంచుల అవగాహన కలిగి ఉండాలన్నారు. తడి పొడి చెత్త వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ లో తరలించాలని గ్రామాలు పారిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులకు ఎంతమంది లేబర్ వస్తున్నారో పరిశీలించాలని గ్రామాలలో సిసి రోడ్లు డ్రెయిన్లు 100% నిర్మించేలా , బాల్య వివాహాలు అరికట్టాలి సర్పంచులు చొరవ తీసుకోవాలని అన్నారు.గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... దేశ అభిరుద్ది గ్రామం నుంచే ప్రారంభమవుతుంది కాబట్టి గ్రామాలు అభివృధి చెందాలంటే సర్పంచూ ల పాత్ర ముఖ్యమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సర్పంచులకు తెలిపారు. కుల మత పార్టీ లకు అతి తంగా గ్రామాలను అభివృధి పరుచుకోవాలని సూచించారు. భారత దేశం లో ఇద్దరికీ మాత్రమే పార్టీ లకు సంబంధం లేకుండా ఎన్నుకుంటారని ఒక్కటి రాష్ట్రపతి గారిని ఇంకొకరు సర్పంచని తెలిపారు. పిల్లలకు చెడు వేసినాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని, అలాగే కేంద్ర రాష్ట్ర ప్రాభుత్వాలు విద్యార్థి విద్యార్థినులకు ప్రత్యేక చట్టాలను తీసుకొచ్చాయని సూచించారు. భేటీ బచ్చవు భేటీ పాడావ్ అనే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో ఒక మంచి కార్యక్రమం ద్వారా గ్రామానికి పోలీసు వస్తారని, ప్రతి గ్రామం లో ఓ ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేస్తామని అలాగే ఊర్లలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని,బాల్య వివాహలను అరికటలని బాల్యవివాహాన్ని సమర్ధించారాదు అని సూచించారు. అనంతరం సర్పంచ్ లకు సర్టిఫికెట్ లు అందజేసినారు. ఈ సమావేశంలో డి .పి.ఓ.సుధాకర్ రెడ్డి,సర్పంచ్ లు, సి.ఐ.ఎస్.ఐ.లు ఎంపీడీవో శ్రీధర్ రమేష్ ,సుదర్శన్, ఎంపిఓ ధన్వాడ వెంకటేశ్వర్ రెడ్డి ,ఏపీవో మొగులప్ప ,ఎంపీవో పావని ఉదయ్ ప్రసన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల సందర్భంగా మైత్రి మైదానంలో గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**

పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రి మైదానం నుండి +వీ= కన్వెన్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు , వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ వినాయక రెడ్డి, లల్లు నాయక్, పిపి రాథోడ్, గూడెం మధు, విజయ్, యాదగిరి యాదవ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, బంజారా సంఘాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువత మరియు వీూ= యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటితో ముగియనున్న పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తు ల స్వీకరణ....

**-ఈ నెల 22 లోగా టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు చేసుకోవాలి**

**-ఎస్సీ బిసి ఎస్టీ అభ్యర్థులు అర్హులు**

**- జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి**

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..**



టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ లో గ్రూప్ 1,2,3,4, ఆర్ ఆర్ బి, ఎస్ఐ , కానిస్టేబుల్, ఎస్ ఎస్ సి తదితర పోటీ పరీక్షల ఉచిత శిక్షణ కు దరఖాస్తు ఈ నెల 22 లోగా చేసుకోవాలని జిల్లా ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ అధికారి అఖిలేష్ రెడ్డి , టీజీ ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ లు తెలిపారు. పోటీ పరీక్షలకు 5 నెలల ఫౌండేషన్ కోర్సు ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి 3 లక్షల లోపు ఆదాయం కలిగిన ఎస్సీ బీసీ, ఎస్టీ అభ్యర్థులు ఆన్లైన్ లో్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 1 న స్థానిక ప్రతిభ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.మెరిట్ ఆధారంగా 100 మంది అభ్యర్థులను ఎంపిక చేసి 5 నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ తో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ఫోన్ నం 91822 20112 లో సంప్రదించాలని కోరారు.

# అర్రైవ్ అలైవ్ తో ట్రాఫిక్ చైతన్యం

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 21:**



ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి అర్రైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా చేసిన సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఒక సరికొత్త శ్రీకారానికి పలువురు కంటెంట్ క్రియేటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ట్రాఫిక్ నిబంధనలపై ఆసక్తికరమైన వీడియోలు రూపొందించారు. దీనికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తించి, స్థానిక సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు మరియు కంటెంట్ క్రియేటర్స్ సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, మరియు ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించే విధముగా , ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించేలా చిన్న చిన్న వీడియోలు సోషల్ మీడియాలో వీడియోలు రూపొందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోరి మరిన్ని డిజిటల్ క్రియేటర్లు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ కోరారు. మీరు కూడా ఈ సామాజిక బాధ్యతలో పాలుపంచుకోవాలనుకుంటే సైబర్ క్రైమ్, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ నియమాలపై ఒక ఇన్ స్టాగ్రామ్ వీడియో రూపొందించండి. ఆ వీడియోను ఇన్స్టాగ్రామ్ లో మీ ఖాతాలో అప్‌లోడ్ చేస్తూ ను ట్యాగ్ చేయండి.మా అధికారిక ఖాతాతో కోలబ్ రిక్వెస్ట్ పంపండి. మెరుగైన, సురక్షితమైన సిద్దిపేట నిర్మాణంలో మీ వంతు సహకారం అందించండి.సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్లు తమకు ఉన్న ఫాలోయింగ్‌ను బాధ్యతాయుతంగా వాడుతూ, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ కోరారు.

# వార్డ్ లో నీటి సమస్యకు పరిష్కారం

**9వ వార్డ్ కౌన్సిలర్ విభూది మహేశ్వరి**

**అక్షర కలం వనపర్తి :**



వనపర్తి మున్సిపాలిటీ 9వ వార్డ్ లక్ష్మీ నరసింహ కాలనీ లో మంచినీటి సమస్య కొరత తీర్చడానికి మిషన్ భగీరథ పైప్లైన్ పనులను పరిశీలిస్తున్న మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ 9వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చీర్ల ఆంజనేయులు గల్లి గల్లి కి మిషన్ భగీరథ పైప్లైన్ వెళ్లాలి ఇంటి ఇంటికి నల్ల కలెక్షన్ ఇవ్వాలని అని అక్కడున్న అధికారులకు సూచించారు అనంతరం బోనమ్మ తాండ గుట్టపై జరుగుతున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పనులను పరిశీలించారు

# శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "మిషన్ 10వ క్లాస్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 21:**




తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ, మెరుగైన ఫలితాల సాధన లక్ష్యంగా నిర్వహిస్తున్న శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ "మిషన్ 10వ క్లాస్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వంగ రాజేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యే సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభలో ఎలాంటి తగ్గుదల లేకుండా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా రాణించాలని సూచించారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి అవకాశం కల్పిస్తున్నారని వారికి ధన్యవాదములు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో "మిషన్ 10వ క్లాస్" కార్యక్రమం కింద రాష్ట్రంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 5 లక్షలు, రెండవ స్థానంలో నిలిచిన వారికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, 119 నియోజకవర్గాల్లో ప్రతి టాపర్‌కు రూ. 1 లక్ష, అలాగే 612 మండలాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ప్రతి విద్యార్థికి రూ. 10 వేల నగదు బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీ భావన పెంపొందించి, ఉన్నత లక్ష్యాల వైపు దారితీసే ఈ కార్యక్రమం విద్యా రంగంలో ఒక సానుకూల మార్పుకు దోహదం చేస్తుందని వంగ రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఆకట్టుకున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు;

**అర్ధరాత్రి వరకు కొనసాగిన మ్యాచులు;**

**ప్రీ క్వార్టర్ ఫైనల్ చేరిన నారాయణపేట జిల్లా మహిళల,పురుషుల జట్లు;**

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,21)**



గ్రామాల్లో ఉన్న ప్రతిభను వెలికితీసి దేశానికి నైపుణ్యం గల క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ డిగ్రీ కళాశాల మైదానంలో నిన్నటి నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి అర్ధరాత్రి వరకు మ్యాచ్ లు కొనసాగాయి. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 66



టీంలు సుమారు 1200మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా మక్తల్ పట్టణంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈపోటీలు విజయవంతం కోసం నారాయణపేట జిల్లా యువజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.

**ఆకట్టుకున్న నారాయణపేట జిల్లా మహిళ,పురుషుల టీంలు;**

నారాయణపేట జిల్లా మహిళల మరియు పురుషుల జట్లు ఆడిన మ్యాచ్ లను అద్భుతంగా ఆడి అన్ని ఆటలో ప్రత్యర్థ టీంలను ఓడించి ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నాయి. ఉత్కంఠభరితంగా జరుగుతున్న పోటీలను తిలకించేందుకు క్రీడాభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి ఆటగాళ్లను ప్రోత్సహించారు. మ్యాచ్ లను తిలకించడానికి వచ్చిన అభిమానుల కోసం గ్రౌండ్ లో ప్రత్యేక ఏర్పాట్లను జిల్లా యూవజన క్రీడ సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన స్పోర్ట్స్ అధికారి వెంకటేష్ శెట్టి,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి,జిల్లాలోని పిడి లు నర్సిములు, రత్నయ్య, బాలరాజ్ గౌడ్,వెంకటప్ప,రామకృష్ణ రెడ్డి,అనంత సేన,ఊసు రవి,శ్రీధర్ గౌడ్, సాయినాథ్, మౌలాలి,రాజేశ్వరి, పరంజ్యోతి,రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్,నరేష్,రూప, స్వరూప,రేణుక,పర్వీన్ బేగం మిగితా పిఈటి లు పాల్గొన్నారు.

# గురుకుల బాలికలకు నైపుణ్యా పాఠం

**మహబూబ్ నగర్ : ఫిబ్రవరి 21,అక్షర కలం**

మహబూబ్‌నగర్‌లో శిక్షణా కేంద్రం సందర్శనమహబూబ్‌నగర్, ఫిబ్రవరి 21: చదువుతో పాటు ఒక నైపుణ్యం సాధిస్తేనే భవిష్యత్ భద్రమని అవగాహన కల్పించే విధంగా గురుకుల విద్యార్థినులకు ప్రత్యేక అనుభవం దక్కింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు పారిశ్రామిక పర్యటనలో భాగంగా



మహబూబ్‌నగర్ నగరంలోని బీకే రెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. మొత్తం 75 మంది విద్యార్థినులు అధ్యాపకులతో కలిసి కేంద్రంలో కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కేంద్రాన్ని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్వీయ నిధులతో ఉచితంగా నిర్వహిస్తున్నారు. సౌందర్య సాధన, వస్త్ర రూపకల్పన, మగ్గం పనులు, గణక యంత్ర శిక్షణ వంటి విభాగాల్లో అందిస్తున్న శిక్షణ విధానంపై విద్యార్థినులు సమగ్ర అవగాహన పొందారు. శిక్షకులు అందిస్తున్న ప్రాయోగిక బోధన, ఆధునిక పరికరాల వినియోగం, కోర్సుల వ్యవధి, అర్హతలు, ఉపాధి అవకాశాలపై వారు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సౌందర్య సాధన విభాగంలో అలంకరణ పద్ధతులు, జుట్టు శైలి తీర్చిదిద్దడం, చర్మ సంరక్షణ విధానాలు ఆకట్టుకున్నాయి. వస్త్ర రూపకల్పనలో నమూనాల తయారీ, కత్తిరింపు-కుట్టు విధానాలు, మార్కెట్ అవసరాలపై అవగాహన కల్పించారు. మగ్గం పనుల్లో సంప్రదాయ కళలకు ఆధునిక రూపం ఎలా ఇవ్వాలో వివరించారు. గణక యంత్ర శిక్షణలో ప్రాథమిక పరిజ్ఞానం, లేఖన నైపుణ్యాలు, దూర సేవల వినియోగంపై విద్యార్థినులు ఆసక్తి కనబరిచారు. పూర్తిగా ప్రాయోగిక విధానంలో శిక్షణ అందించడం, ఉపాధి దిశగా మార్గనిర్దేశం చేయడం, స్వయం ఉపాధి ప్రారంభానికి సూచనలు ఇవ్వడం కేంద్ర ప్రత్యేకతగా నిలిచింది. గ్రామీణ యువతికి ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని విద్యార్థినులు అభిప్రాయపడ్డారు. ఈ పర్యటన ద్వారా నైపుణ్యాధారిత విద్య ప్రాధాన్యత స్పష్టమైందని అధ్యాపకులు తెలిపారు. చదువుతో పాటు ఒక కళను అలవర్చుకుంటేనే ఆర్థిక స్వావలంబన సాధ్యమని వారు సూచించారు.

# రహదారి పక్కనే ప్రాణపాశం... బావి భద్రత ఎక్కడ?

**కొమిరెడ్డిపల్లి--అదవి షేక్‌పల్లి మార్గంలో ప్రమాదం ముంచుకొస్తోంది**



**గండీడ్, ఫిబ్రవరి 21: అక్షర కలం**

అభివృద్ధి పేరుతో రహదారి విస్తరణ పనులు ప్రారంభానికి సిద్ధమవుతున్న వేళ, కొమిరెడ్డిపల్లి--అదవి షేక్‌పల్లి మార్గంలో భయానక పరిస్థితి నెలకొంది. రహదారి పక్కనే రక్షణ గోడ లేకుండా ఉన్న పాత బావి ప్రయాణికులకు ప్రాణపాశంగా మారింది. ప్రతిరోజూ వాహనాలు సంచరిస్తున్న ఈ మార్గంలో కేవలం రాళ్ల అంచుతో ఉన్న బావి ఎప్పుడు ప్రమాదానికి దారి తీస్తుందోనన్న ఆందోళన గ్రామస్తులను



వేధిస్తోంది. ఇరుకైన మట్టి రహదారిపై పెద్ద సరుకు వాహనాలు సైతం ప్రయాణిస్తున్నాయి. మలుపు వద్ద బావి రహదారికి అతి సమీపంలో ఉండడంతో వాహనాలు కాస్త తప్పిపోయినా ప్రమాదం తప్పదని స్థానికులు చెబుతున్నారు. ప్రత్యేకంగా రాత్రి వేళల్లో వెలుతురు లేకపోవడం పరిస్థితిని మరింత తీవ్రమయ్యేలా చేస్తోంది.

**రక్షణ చర్యలపై నిర్లక్ష్యం**

బావి చుట్టూ ఎలాంటి కంచె, గోడ, హెచ్చరిక పలకలు లేవు. చిన్నారులు, వృద్ధులు రహదారిపై నడుస్తూ జారిపడే ప్రమాదం ఉంది. వర్షాకాలంలో నేల తడిసినప్పుడు ప్రమాదం మరింత పెరిగే అవకాశముందని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణ పనులు చేపట్టే ముందు భద్రతా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు.

**అపశృతి జరిగిన తర్వాత చర్యలేమిటి?**

"అభివృద్ధి పనులు స్వాగతించదగ్గవే. కానీ ప్రజల ప్రాణ భద్రతను పక్కనబెట్టి పనులు చేస్తే దాని ప్రయోజనం ఏమిటి? ముందుగా బావి చుట్టూ బలమైన రక్షణ గోడ నిర్మించి, హెచ్చరిక పలకలు ఏర్పాటు చేయాలి. రాత్రివేళల్లో వెలుతురు కల్పించాలి. అపశృతి జరిగిన తర్వాత స్పందించడం వల్ల ప్రయోజనం ఉండదు" అని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదకర బావులు అనేకం ఉన్నప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం తరచూ ప్రమాదాలకు దారి తీస్తోందని వారు గుర్తుచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు ముప్పుగా ఉన్న ఈ బావిని భద్రపరచాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. రహదారి విస్తరణకు ముందే భద్రతా చర్యలు చేపట్టకపోతే ప్రమాదం తప్పదనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.



అక్షరకలం

APTELRNI No. 2009/27246

# సిద్దన్నపేటలో ఉచిత వైద్య శిబిరం





## ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట

### యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 21:**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శ్రీ మోక్ష ఎండోక్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో షుగర్, థైరాయిడ్ మరియు హార్మోన్ల సమస్యలపై ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై వైద్య సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని యువ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శ్రీ మోక్ష ఎండోక్రైన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో షుగర్, థైరాయిడ్ , హార్మోన్ల సమస్యలపై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, గ్రామ సర్పంచ్ సంగు పురేందర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకుని గ్రామ ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి తనకు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. నీటి సమస్యను కూడా సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు.“ఆరోగ్యమే మహాభాగ్యం” అని పేర్కొంటూ, గ్రామస్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఎవరైనా నిరుపేదలు వైద్య చికిత్సకు ఇబ్బంది పడితే తన వంతు సహాయం చేయడానికిఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు ఆంగ్ల మధ్యమంలో ఉన్నత బోధన అందిస్తున్నాం

### హెచ్ఎం బండారు ప్రసాద్ రెడ్డి



**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 21:**

సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండలం మగ్దంపూర్ పాఠశాలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో హెచ్ఎం బండారు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని విద్యా విధానం మౌలిక సదుపాయాలను తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం తల్లిదండ్రులు స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆంగ్ల మధ్యమంలో ఉన్నత బోధన అందిస్తూ వారిని విద్యావంతులు తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తో పాటు తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి



**అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21 :**

జిల్లాలోని దుబ్బాక మండలం రామక్కాపేట గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను శనివారం జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు, బెండకాయ కూర, టమాటా పప్పు, రసం, పెరుగులను పరిశీలించారు. బెండకాయ కూర, టమాటా పప్పు సాంబారు మాదిరి నీళ్ళలా ఉందని, రసం మాత్రం పచ్చి పులుసు మాదిరి ఉండడం చూస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి సరుకులు, కూరగాయలు, అన్ని అందిస్తుంటే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన కూరలతో కాకుండా భోజనం ఇలా పెడతారా అని కేర్-టేకర్ మరియు ఉపాధ్యాయులపైన మండిపడ్డారు. 500 కి పైగా విద్యార్థులకు సరిపడా వండకుండా చేసిన కూరలు సైతం 237 మంది విద్యార్థులకు సరిపోకపోగా 132 మంది విద్యార్థులకు గుడ్లు ఎందుకు తక్కువ వండారని వంట సిబ్బందిని ఆరా తీశారు. సగం మంది విద్యార్థులకు కూరలు సరిపోలేదని దగ్గరుండి టమాటా కూర వండించారు. కూరను రుచిగా చేయడానికి పలు సూచనలు చేశారు. కూర వండించి మిగిలిన విద్యార్థులకు పెట్టించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రాసిన సరుకులకు చేసిన వంటలకు అస్సలు పొంతనే లేదని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రోజు విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని లైబ్రేరియన్, ప్రతి వంటకం విద్యార్థులకు అందరికీ సరిపోయేలా కడుపు నిండా తినేవిధంగా రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. ఇంత అధ్వానంగా భోజనం పెడుతున్నందుకు గాను కేర్-టేకర్ మరియు ఇతర అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడవద్దని ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను విద్యార్థులకు చేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్, విద్యార్థులకు ఆన్లైన్ ఎగ్జామ్ ;

### – సెంటర్ కోఆర్డినేటర్, కె.చెన్నారెడ్డి ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, ఫిబ్రవరి,21,)**

మరికల్ మండల కేంద్రంలో ని ఓపెన్, టెన్త్ , ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం ఏమనగా రేపు ఆదివారం , తేదీ ; 22 /02/2026 రోజు ఆన్లైన్ ఎగ్జామ్స్ ఉంటుంది. కాబట్టి ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్ సిఈసి, హెచ్ఈసి మరియు ఎంపీసీ, బైపిసి గ్రూపులఅందరికీ కూడా బేస్ లైన్ టెస్ట్ ఉంటుంది. కాబట్టి ఓపెన్ టెన్త్ మరియు ఓపెన్ ఇంటర్లో జాయిన్ అయినా ప్రతి ఒక్క విద్యార్థి, విద్యార్థినిలు ఈ ఎగ్జామ్స్ కంపల్సరీ అటెండ్ కావాల్సిందిగా కోరుతున్నాము. రేపు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆన్లైన్ ఎగ్జామ్ ఉంటుంది. కాబట్టి విద్యార్థులు వచ్చే ముందు తమ తమ సెల్ఫోన్ స్మార్ట్ ఫోన్ తీసుకొని సెంటర్ దగ్గర రావాల్సిందిగా కోరుతున్నాము. ఇట్లు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివయ్య , నారాయణపేట జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, మరియు సెంటర్ కోఆర్డినేటర్ కే. చెన్నారెడ్డి, శ్రీ వెంకట సాయి హై స్కూల్ ,మరికల్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి విద్యార్థులు తప్పక హాజరు కావాలని కోరడమైనది.



## మోరీలపై స్లాబ్ నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న వార్డు మెంబర్ శివకుమార్



**అక్షర కలం సిద్దిపేట ఫిబ్రవరి 21:**

సిద్దిపేట నియోజకవర్గం లోని నంగునూరు మండల కేంద్రంలో ప్రమాదాల నివారణకు పారిశుద్ధం మెరుగుదలకు మోరీలపై స్లాబ్ నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు వార్డ్ మెంబర్ శివకుమార్ తెలిపారు. వార్డు మెంబర్ నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.కావున ప్రజలందరూ గ్రామపంచాయతీకి సహకరించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## వార్డు సభ్యులకు అవగాహన సదస్సు ముగింపు ;- ఎంపీడీవో పృథ్వీరాజ్;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,21)**

మరికల్; మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఓరియంటెషన్ గ్రామపంచాయతీ చట్టం అవగాహన శిక్షణ కార్యక్రమాలు తేదీ; 17/02/2026 నుండి




21/02/2026 వరకు ఐదు రోజులపాటు రైతు వేదిక మరికల్ నందు నిర్వహించడం జరిగినది. ఇట్టి శిక్షణాకాలంలో వెంకటాపూర్ ,తిలేరు, పెద్ద చింతకుంట ,ఎక్లాస్పూర్, మాధ్వార్, అప్పంపల్లి ,మరికల్, బుడ్డగాని తండా, మొత్తం 80 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు .ఇట్టి కార్యక్రమంలో వారికి నిష్ణాతులైన ట్రైనీలతో శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇట్టి ముగింపు సమావేశాలకు జంగం పృథ్వీరాజ్ ఎంపీడీవో విచ్చేసి వార్డు సభ్యులతో గ్రూప్ ఫోటో మరియు శిక్షణ పొందిన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగినది. ఇట్టి సందర్భమున వారు మాట్లాడుతూ ఇట్టి శిక్షణా కాలం మీరు పూర్తిగా వినియోగించుకొని మీ మి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని మరియు సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఎంపీడీవో కోరినారు. ఇట్టి సందర్భమున కొంతమంది వార్డు సభ్యులు మాట్లాడుతూ చాలా విషయాలు ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్నామని ఇట్టి విషయాలు మాకు గ్రామపంచాయతీలో చాలా ఉపయోగపడతాయి. కావున ఇట్టి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రభుత్వానికి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.



## యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం..జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఫిబ్రవరి 23వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితబావంతో కృషి చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..**

పల్లెల సర్వతోముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యపిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు.గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకత, వైఖరి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో మరియు ఇన్చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

### వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతం ;

**(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, ఫిబ్రవరి,21)**

ధన్వాడ మండల కేంద్రంలో ఒరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా తేది 17.2.2026 నుండి 21.2.2026 వరకు (5) రోజుల పాటు ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ధన్వాడ మండలం గ్రామ వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం మొదటి బ్యాచ్ ధన్వాడ రైతు వేదిక నందు శనివారం తో విజయవంతం గా ముగిసింది. ఈ విషయమై ఎంపీడీవో మాట్లాడుతూ శిక్షణ తరగతులు మీరు నేర్చుకున్నటువంటి అభివృద్ధి అంశాలను తమ తమ గ్రామాలలో సద్వినియోగం చేసుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా తేది: 23.02.2026 నుండి 27.02.2026 వరకు రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమం మొదలు అవుతుంది. కావున ఇట్టి విషయం ధన్వాడ మండలం వార్డ్ సభ్యులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ధన్వాడ మండల వార్డు సభ్యులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955